



# వార్తాప్రభ


RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States









| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 123 | ది. 13-7-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 123 | Date : 13-7-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


## 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీకానున్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై వారితో చర్చించనున్న సీఎం
- మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్ లో పాల్గొననున్న సీఎం



**అమరావతి, జూలై 12 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## 75 ఏండ్లు దాటితే దిగిపోవాల్సిందే..!

- పక్కకు తప్పుకొని, ఇతరులకు అవకాశమివ్వాలి
- శాలువా కప్పారంటే దిగిపొమ్మనే అర్థం: భాగవత్
- ఈ సెప్టెంబర్‌తో 75 ఏండ్లు పూర్తిచేసుకోనున్న ప్రధానమంత్రి మోదీ, ఆర్ఎస్ఎస్ అధినేత.
- వాళ్లిద్దరూ రిటైర్ అవ్వాల్సిందేనన్న కాంగ్రెస్
- నా విరమణ తర్వాత ప్రకృతి సాగు చేసుకుంటా..
- ఇటీవల హెూంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ సంచలన వ్యాఖ్యలు
- మోదీని ఉద్దేశించే అన్నారా?.. రాజకీయ వర్గాల్లో చర్చ



> 'ఏక్ బార్ పింగ్లే నే కహా థా. 75 వర్ష్ కే హెూనేకే బాద్ అగర్ ఆప్‌కో శాల్ దేకర్ సమ్మానిత్ కియా జాతా హై, ఇస్‌కా మత్‌లబ్ హైకీ ఆప్‌కో అబ్ రుక్ జానా చాహియే! ఆప్‌కీ ఆయూ హెూ చుకీ హై! హట్ జాయియే.. ఔర్ దూస్‌రోకో ఆగే ఆనే దీజియే! (ఒకసారి పింగ్లే ఇలా అన్నారు.. మీకు 75 ఏండ్లు వచ్చిన తర్వాత, శాలువా కప్పి సన్మానం చేశారంటే, ఇక దిగిపోవలసిన సమయం వచ్చింది. మీ వయసు అయిపోయింది. పదవి నుంచి తప్పుకుని, వేరేవాళ్లకు అవకాశం ఇవ్వమని అర్థం)' - నాగ్‌పూర్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

**హైదరాబాద్,జూలై 12 (వార్తాప్రభ) :** రాజకీయ నాయకుల రిటైర్మెంట్ గురించి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా సరే 75 ఏండ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలని, వేరే వాళ్లకు పని చేసే అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. మహారాష్ట్రలోని నాగ్‌పూ-ర్‌లో బుధవారం జరిగిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో భాగవత్ పాల్గొని మాట్లాడారు. ఈ క్రమంలో రిటైర్మెంట్‌పై సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అన్న వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. 'ఏక్ బార్ పింగ్లే నే కహా థా.. 75 వర్ష్ కే హెూనే కే బాద్ అగర్ ఆప్‌కో శాల్ దేకర్ సమ్మానిత్ కియా జాతా హై, ఇస్‌కా మత్‌లబ్ హై కీ ఆప్‌కో అబ్ రుక్ జానా చాహియే, ఆప్‌కీ ఆయూ హెూ చుకీ హై, హట్ జాయియే ఔర్ దూస్‌రో కో ఆగే ఆనే దీజియే (ఒకసారి పింగ్లే ఇలా అన్నారు.. మీకు 75 ఏండ్లు వచ్చిన తర్వాత, శాలువా కప్పి సన్మానం చేశారంటే, ఇక దిగిపోవలసిన సమయం వచ్చింది. మీ వయసు అయిపోయింది. పదవి నుంచి తప్పుకుని, వేరేవాళ్లకు అవకాశం ఇవ్వాలని అర్థం)' అని పింగ్లే వ్యాఖ్యలను ఉటంకిస్తూ భాగవత్ అన్నారు. పింగ్లే ఎంతో అంకితభావంతో దేశానికి సేవ చేశారన్న భాగవత్.. నిర్దిష్ట వయస్సు రాగానే పదవి నుంచి గౌరవంగా దిగిపోవాలన్న సిద్ధాంతాన్ని పింగ్లే బలంగా నమ్మారని గుర్తు చేశారు. ప్రస్తుతం భాగవత్ చేసిన వ్యాఖ్యల వీడియో వైరల్‌గా మారింది.

**ప్రతిపక్షాల విమర్శలు..** భాగవత్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష పార్టీ నేతలు స్పందించారు. ప్రధాని మోదీని ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ అన్నారు. 'పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకొని భారత్‌కు వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి. ఈ ఏడాది సెప్టెంబర్ 17 నాటికి మోదీకి 75 ఏండ్లు పూర్తవుతాయన్న విషయాన్ని ఆరెస్సెస్ చీఫ్ గుర్తు చేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏండ్లు నిండుతాయన్న విషయాన్ని మోదీ కూడా ఆయనకు గుర్తు చేయాలి. ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అని జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. '75 ఏండ్లు నిండగానే ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి, జశ్వంత్ సింగ్‌తో మోదీ బలవంతంగా పదవీ విరమణ చేయించారు. అదే రూల్‌ను మోదీ ఇప్పుడు తనకు అన్వయించుకొంటారో లేదో చూడాలి' అని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు.

**అమిత్ షా రిటైర్మెంట్ ఇలా..** యాదృచ్ఛికమో మరేమో గానీ.. రిటైర్మెంట్‌పై బుధవారం నాగ్‌పూర్‌లో ఒకవైపు భాగవత్ సంచలన వ్యాఖ్యలు చేయగా.. అదే రోజు అహ్మదాబాద్‌లో జరిగిన మరో కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నేత, హెూంమంత్రి అమిత్-షా కూడా తన పదవీ విరమణ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రిటైరయ్యాక శేష జీవితాన్ని వేదాలు, ఉపనిషత్తులు చదవడానికి, ప్రకృతి సేద్యం చేయడానికి వెచ్చిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం అమిత్ షా వయసు 60 ఏండ్లు. కాగా.. బీజేపీలో రిటైర్మెంట్ వయసు గురించి అమిత్ షా గతంలోనూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 75 ఏండ్లు పైబడిన వారికి టికెట్లు ఇవ్వబోమని, ఇది పార్టీ నిర్ణయమని 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ది వీక్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షా తేల్చిచెప్పారు. దీంతో బీజేపీలో రిటైర్మెంట్ వయసు 75 ఏండ్లు అన్న చర్చ పెద్దయెత్తున జరిగింది.

**ప్రధాని మోదీని ఉద్దేశించేనా?** ఈ ఏడాది సెప్టెంబర్ 17తో ప్రధాని మోదీకి 75 ఏండ్లు నిండుతాయి. దీంతో మోదీని ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారని సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. గడిచిన 11 ఏండ్లలో ప్రధాని హెూదాలో ఆయన ఈ కార్యాలయానికి రావడం అదే తొలిసారి. ఈ క్రమంలో శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అప్పట్లో కీలక వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ నియమాల ప్రకారం.. 75 ఏండ్లకు రిటైర్ కావాలి. సెప్టెంబర్‌లో తాను దిగిపోనున్నట్టు లేఖ ఇవ్వడానికే మోదీ ఈ కార్యాలయానికి వచ్చారేమో'

- 8లో

## న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్నది

### - సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్




**హైదరాబాద్,జూలై 12 (వార్తాప్రభ) :** న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ "న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాలి. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలి. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించేవారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలం. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలి. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం" అని పేర్కొన్నారు.

## రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతుంది

### - ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై 12 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ రెడ్డి ఆందోళన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.

## రెండో విడత భూసేకరణ విషయంలో చంద్రబాబుకు పవన్ గట్టి షాక్



**అమరావతి, జూలై 12 (వార్తాప్రభ) :** అమరావతి రెండో విడత భూ సేకరణ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందా..? సీఎం చంద్రబాబు పునరాలోచనలో పడ్డారా..? తాత్కాలికంగా వాయిదా వేయడానికి సిద్ధపడ్డారా...? క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నారా..? అమరావతి రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జూన్ 25న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అమరావతి భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గత కొద్దిరోజులుగా అమరావతి ప్రాంతంలో అదనపు భూముల సేకరణకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే గతం మాదిరిగా అమరావతి రైతుల నుంచి అనుకున్న స్థాయిలో ఆసక్తి మాత్రం కనిపించలేదు. దీంతో తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చింది. డిప్యూటీ సీఎం పవన్ తో పాటు మంత్రుల అభిప్రాయం మేరకు చంద్రబాబు ఈ విషయంలో వెనక్కి తగ్గినట్లు ప్రచారం సాగుతోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి కొత్త కళ వచ్చింది. ముందుగా జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి యథా స్థానానికి వచ్చింది. అదే సమయంలో గత ఏడాదిగా నిధుల సమీకరణ పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వ హామీతో ప్రపంచ బ్యాంకు తోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల రూపాయల రుణం అందింది. ఇతర మార్గాల్లో సైతం నిధుల సమీకరణ పూర్తయింది. దీంతో టెండర్లు ఖరారు అయ్యాయి. మరో రెండు నెలల్లో వేలాదిమంది ఇంజనీర్ల పర్యవేక్షణలో అహెూరాత్రులు పనులు చేయించి అమరావతి నిర్మాణ పనులను కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.

**అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి....** అయితే అంతర్జాతీయ నగరాల సరసన అమరావతిని చేర్చాలని చంద్రబాబు సర్కార్ గట్టి సంకల్పంతో ఉంది. అందుకే అదనంగా మరో 35 వేల ఎకరాల భూమిని సేకరించాలని భావించింది. అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు మరికొన్ని నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రణాళిక వేసుకుంది. ఓ పదివేల ఎకరాల భూమిని ప్రభుత్వం తన వద్ద ఉంచుకోవాలని చూసింది. అయితే ఇది మంచి ఆలోచన అయినా.. అమరావతి రైతుల్లో అనేక రకాల అనుమానాలు ప్రారంభం అయ్యాయి. గత ఐదేళ్ల వైసిపి విధ్వంసాన్ని గుర్తించుకొని.. లేనిపోని ఇబ్బందులు ఎందుకన్నది అమరావతి రైతుల అభిప్రాయం. చంద్రబాబు సమర్థతపై వారికి నమ్మకం ఉన్నా.. ఒకవేళ భవిష్యత్తులో అధికారం మారితే పరిస్థితి ఏంటన్న అనుమానం మాత్రం వారిని వెంటాడుతోంది. అందుకే వారంతా ఈ అదనపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నారు.

**తొలిసారిగా జనసేన నుంచి అభ్యంతరాలు..** తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు కొందరు మంత్రులు. అదనపు భూసేకరణకు అమరావతి రైతులు వ్యతిరేకిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం స్పందించారు. అదనపు భూసేకరణ పేరుతో లేనిపోని ఇబ్బందులు ఎందుకని అన్నారు. అమరావతి రాజధాని భూ సేకరణకు సంబంధించి మంత్రులు ఇష్టారాజ్యంగా ప్రకటనలు చేయడాన్ని కూడా ప్రస్తావించారు. ఇప్పటివరకు అమరావతి రాజధానిని వ్యతిరేకించిన వైసీపీ వర్గాలకు ఇది అవకాశం ఇచ్చినట్టు అవుతుందని కూడా చెప్పుకొచ్చారు. దీంతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జనసేన అధినేత పవన్ మాట్లాడిన సందర్భం కూడా ఇది తొలిసారి. దీనిపై చంద్రబాబు స్పందించారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేసి అమరావతి రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుందామని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరావతిలో అదనపు భూసేకరణకు సంబంధించి ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

**మహారాజశ్రీ విజయవాడ 2nd అడిషనల్ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్)**
I.P. No.82/2024

బెజవాడ శ్రీనివాసరావు
------పిటీషనరు
And
1. మద్దాల జాన్సీరాణి
2. షేక్ ఖాసింమ్ బాబు
------- రెస్పాండెంట్లు

S/o షేక్ అహమదుల్లా, డోర్.నెం. 32-10-10c గుమ్మడి వీధి, శివాలయం గుడ్డి దగ్గర వెంకటేశ్వరపురం. విజయవాడ - 521010.

పై కేసులో 2వ రెస్పాండెంటు అయిన షేక్ ఖాసిమ్ బాబు గారికి కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినా నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ఇవ్వడమైనది.

2వ ప్రతివాది ది.21-7-2025 ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టు ఎదుట స్వయంగా గానీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు ఉన్న తెలియజేయవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు :
**తాతా మల్లికార్జునరావు**
అడ్వకేటు
పటమటలంక, విజయవాడ-10
సెల్ : 9603089585

విజయవాడ
12-07-2025

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు-మంత్రి నారాయణ

- నెల్లూరు నగరం పై దృష్టి పెట్టిన మంత్రి నారాయణ, సమస్య లేని నగరంగా చూడాలన్నదే లక్ష్యం.
- కార్పొరేషన్, ఇంజనీరింగ్, ప్రజారోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.
- కార్పొరేషన్ సిబ్బందికి స్వీట్ వార్నింగ్ ఇచ్చిన మంత్రి .
- సమస్యలపై నిరంతరం పర్యవేక్షించి పరిష్కరించాలి



**నెల్లూరు, జూలై 12 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. శనివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్, ప్రజారోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరుని సమస్యలు లేని నగరంగా మార్చాలని అందుకు అధికారులు నైతిక బాధ్యత వహించాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. నగరవాసులు పురమిత్ర యాప్ ద్వారా అప్లోడ్ చేసిన సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కార మార్గం చూడాలన్నారు.. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని.. కలుషిత నీరు వస్తుందని ఫిర్యాదు అందిన వెంటనే ఆ సమస్యను సత్వరమే పరిష్కరించాలన్నారు.. డ్రైన్ల పూడికతీత పనులపై నిత్యం పర్యవేక్షణ పెట్టాలని అధికారులకు తెలియజేశారు.. మంచినీటి పైప్లైన్ కోసం తవ్విన రోడ్ల మరమ్మత్తుల పనులను తక్షణమే చేపట్టాలని.. పార్కులు,ఎండ్ టు ఎండ్ సీసీ రోడ్లు త్వరగా పూర్తి చేయాలన్నారు.. పారిశుధ్యం పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఏ సమస్య కూడా నా వరకు రాకుండా చేసినప్పుడే అధికారులు బాగా పనిచేసినట్లన్నారు . ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని చర్యలు తప్పవని సుతిమెత్తగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి ,టీడీపీ ముఖ్యనేతలు ,కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బలవంతపు భూ సమీకరణకు వ్యతిరేకం

- రాజధాని పేరుతో భూ దోపిడీ చేస్తే ఊరుకోము..
- అమరావతిలో అవినీతిపై ఆధారాలతో త్వరలోనే నివేదిక
- అమరావతి నిర్మాణం రాష్ట్ర ప్రజల కోరిక..
- రైతులకు అన్యాయం జరిగితే బీసీవై పార్టీ ఉద్యమం..
- పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ స్పష్టీకరణ



**విజయవాడ,జూలై 12 (వార్తాప్రభ) :** అమరావతి రాజధాని నిర్మాణం పేరిట రైతుల నుండి బలవంతంగా భూ సమీకరణ చేస్తే బీసీవై పార్టీ చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ బలవంతపు భూ సమీకరణకు మాత్రమే వ్యతిరేకం అని ఆయన పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

**రైతులకు మద్దతుగా ఎంతవరకైనా..** "రైతులకు మద్దతుగా బీసీవై పార్టీ ఎంతవరకైనా పోరాడుతుంది.. బలవంతంగా వారి నుండి భూములను సమీకరిస్తే మాత్రం పార్టీ న్యాయం వైపు నిలబడుతుంది.. రాజధాని నిర్మాణం అనేది ఆరు కోట్ల మంది ఆంధ్ర ప్రజల కోరిక, ఎమోషన్, సెంటిమెంట్, అవసరం.. వీటిని ఆసరాగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సహా, ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నేతలు ఎవరైనా భూ దోపిడీకి పాల్పడితే ఊరుకునేది లేదు.. ఇప్పటికే అమరావతిలో జరుగుతున్న భూ కుంభకోణాలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి.. వాటిపై త్వరలోనే నిజాలు బయట పెడతాం.. మొదటి విడత రైతులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతనే రెండో విడత సమీకరణ చేయాలి.." అని ఆర్సీవై ప్రకటన విడుదల చేశారు..

**ఆ 33 వేల ఎకరాలకు పారదర్శకత ఏది..?** మొదటి విడతలో 29 వేల రైతుల నుండి సుమారుగా 33 వేల ఎకరాల భూమిని సమీకరించారు.. దాదాపు పదేళ్లు కావస్తుంది.. మధ్యలో ఐదేళ్లు ఓ దుర్మార్గ పాలన కారణంగా ఆ రైతులు తీవ్రంగా నష్టపోయారు.. రాష్ట్రంతో సహా, ఆ రైతులు కూడా దారుణంగా నష్టపోయారు.. దాన్ని కప్పి పుచ్చే క్రమంలో పూర్తి జవాబుదారీ, పారదర్శకంగా వ్యవహరించాల్సిన కూటమి ప్రభుత్వం వాటికి లెక్కలు చెప్పకుండా మరో

- 8లో

## తీవ్ర జ్వరంతోనూ పోలీస్ విచారణకు హాజరైన వంశీ..




గన్నవరం,జూలై 12 (వార్తాప్రభ) : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తీవ్ర జ్వరం తోనూ శనివారం గన్నవరం పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరయ్యారు. మైనింగ్ కేసులో ప్రతి నెలలో రెండవ శనివారం ఆయన పోలీస్ స్టేషన్ కు విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఆయన ముక్కు రంధ్రం పూడిపోవడంతో శ్వాస తీసుకోవడానికి సమస్య ఏర్పడగా ఆపరేషన్ కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. ఆపరేషన్ తర్వాత గుండెకు సంబంధించి సమస్య వచ్చినట్లుగా డాక్టర్లకు అనుమానం రావడంతో శనివారం ఉదయం వైద్యులు ఆయనకు ఎన్జీయోగ్రామ్ చేశారు. ఈ క్రమంలో ఆయన తీవ్ర జ్వరానికి లోనయ్యారు. అయినా కోర్టు ఆదేశాలను గౌరవించి గన్నవరం పోలీస్ స్టేషన్ కు వచ్చారు. మైనింగ్ కేసులో పోలీసుల విచారణకు పూర్తిగా సహకరించారు. మైనింగ్ తవ్వకాలు మీరు చేయించారా అని పోలీసులు ప్రశ్నించగా.. తనకు తెలియదని సమాధానం చెప్పారు. తన పేరుతో ఏ విధమైన గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు తీసుకోలేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో గ్రావెల్ తవ్వకాలు ఎవరు చేశారో కూడా తనకు తెలియదని చెప్పారు. కేసులో మరికొన్ని విషయాలు ప్రశ్నించగా తనకు గుర్తులేదన్నారు. సీఐ శివ ప్రసాద్ ఆయనను విచారించారు. అనంతరం హనుమాన్ జంక్షన్, ఆత్కూర్ పోలీస్ స్టేషన్లకు వెళ్లి సంతకాలు చేశారు. ఆయన వెంట అభిమానులు ఉన్నారు. ఆరోగ్య పరిస్థితులు సహకరించకపోయినా.. న్యాయ వ్యవస్థ మీద ఉన్న అపారమైన గౌరవంతో పోలీస్ స్టేషన్లకు వెళ్లడం జరుగుతుందని వంశీ తెలిపారు. విచారణ తర్వాత తిరిగి వైద్యం కోసం విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు.

## మోగిన సమ్మె గంట





తిరువూరు,జూలై 12 (వార్తాప్రభ) : (జులై 12 అర్ధరాత్రి నుంచి) పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె బాట మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని. గత నెల ఆరో తేదీ నుండి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు వినోదంగా చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన ధర్నా సందర్భంగా ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ బాజీ కందుల శ్రీను మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకి కనీస వేతనం 26,000 ఇవ్వాలని. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని.ఇంజనీరింగ్ కర్మలకు జీవో నెంబర్ 36ను తక్షణమే అమలు చేయాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ ఉపాధ్యక్షులు వాసు కోశాధికారి రఫీ గౌరవ సలహాదారుడు మోహన్ రావు, కిషోర్ మస్తాను, సలీం, పావని ,కార్మికులు పాల్గొన్నారు...

## పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తే చర్యలు-ఎస్సై జి.సతీష్ కుమార్



కిర్లంపూడి,జూలై 12 (వార్తాప్రభ) : ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవని కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్ హెచ్చరించారు. కిర్లంపూడి మండలం జగపతినగరంలో ఉన్న ప్రగతి స్కూల్లో ఆటో నడిపే ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు యూనిఫాం,డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడంతోపాటు వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.విద్యార్థులని ఆటోలో డ్రైవర్ పక్కన,చెక్కలపై, వెనుక వైపు కూర్చోబెట్టరాదన్నారు. విద్యార్థులను చేరవేసే ఆటోలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని డ్రైవర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిలో సుమారు 4 కిలోమీటర్ల భారీగా నిలిచిపోయిన వాహనాలు..



ఆగిరిపల్లి,జూలై 12 (వార్తాప్రభ) : ఏలూరు జిల్లా,నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం అడివినెక్కలం వద్ద ధర్నా.. నాలుగు కిలోమీటర్ల మీద నిలిచిపోయిన వాహనాలు..గత రాత్రి అడవినెక్కలం అడ్డరోడ్డు వద్ద నెక్కలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పటాపంచుల గంగారావు అనే వ్యక్తిని బొలెరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు.బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు తమకు సరైన న్యాయం చేయడం లేదని గ్రామానికి వచ్చి నడిరోడ్డుపై మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నాకు దిగిన గ్రామస్తులు..దీనితో నూజివీడు విజయవాడ ప్రధాన రహదారిలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.. భారీ ట్రాఫిక్ జామ్ తో ఇటువైపుగా వెళ్లే వాహన చోదకులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు..

## ఆగస్టు 3 న బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం..

● మద్దతు ప్రకటించిన ప్రజా, కుల సంఘాల నాయకులు..



అనంతపురం, జూలై 12 (వార్తాప్రభ) : రిజర్వేషన్ పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంకు ఉమ్మడి అనంతపురం జిల్లా లోని కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించి, పోస్టర్ విడుదల చేసే కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు ఆర్. పి.ఎస్. వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు మీడియా ప్రతినిధులతోమాట్లాడుతూ దేశం లో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో వాటా కావాలన్నారు. చట్ట సభ లలో బి. సి.లకు 44%శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని, విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలో, ప్రయివేట్, కార్పొరేట్ సంస్థ లలో 44%శాతం బి. సి.లకు రిజర్వేషన్ కోసం అన్ని పార్టీ లు, ప్రజా సంఘాలు, దళిత, గిరిజన సంఘాలు మద్దతుగా నిలవాలని, బహుజన ప్రతినిధులు ఈ డిమాండ్ కోసం తమ వేదిక లలో గళం విప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో కులాల వారీగా జనాభా ను లెక్కించాలని తీసుకోన్న నిర్ణయం ను స్వాగతీస్తూ ఈ డిమాండ్ కోసం సహాయం చేసిన వారికి అభినందనలు తెలియ చేసే కార్యక్రమం ను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి చేపట్టడం జరిగిందన్నారు. ఈ బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఆగస్టు 3న అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ లో జరుగుతుందన్నారు. కావున బహుజన విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, కళాకారులు, రాజకీయ నాయకులు కార్యకర్త లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో బహుజన ప్రజా సంఘాల నాయకులు సాకే శ్రీహరి, చిరుత విఠల్ గౌడ్, కమ్మన్న, డాక్టర్ ఆర్ నారాయణ నాయక్, ఎస్ సురేష్ బాబు, బాలరాజు,బాషా, మావిటి శ్రీరాములు, పామన్న యాదవ్, టి ఆదినారాయణ, పి జయ రాములు, ఎస్ శ్రీనివాసులు, ఆర్ మహేష్ నాయక్, ఉమా శంకర్,హరి గౌడ్, ఎల్లప్ప,దివిటి సోమశేఖర్ తూముచెర్ల కురుబ హరి, గిరికా మురళి, కప్పల జమదగ్ని, సాయి నాథ్ యాదవ్, మనోజ్ మౌర్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం కు నూతన రహదారి కై అన్వేషణ

● అధికారులతో కలిసి దేవస్థాన కమిటీ నాయకుల పర్యటన

మార్కాపురం, జూలై 12 (వార్తాప్రభ) : శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థాన చైర్మన్ గుమ్మ గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు నల్లమల అడవి లోతట్టు ప్రాంతాల్లో పరిశీలనకు ఫారెస్ట్ అధికారులు వెళ్లారు.వెలుగొండ ప్రాజెక్టు రానున్న నేపథ్యంలో కాటంరాజు దేవస్థానానికి మార్కాపురం వైపు నుంచి వెళ్లే దారి మూసుకుపోయే పరిస్థితి ఉన్నందున మార్కాపురం సబ్ కలెక్టర్ ని సంప్రదించి నూతనంగా ఆలయానికి వెళ్లే దారిని సర్వే చేయించి ఇవ్వవలసిందిగా అడుగగా వారి సూచనలు మేరకు వివిధ శాఖల అధికారులకు విచారించవలసిందిగా ఆదేశాలు వెళ్లి ఉన్నాయి. అటుపిమట మార్కాపురం డిఎఫ్ఓ గారిని కూడా కలిసి ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు కలిసి జాయింట్ సర్వే జరపడం ద్వారా కాటమరాజు దేవస్థాన భూముల వివరాలు తెలుసుకోవాలని కోరడమైనది. గతంలో డిఎఫ్ఓ గారిని కలిసినప్పుడు వారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈరోజు ఫారెస్ట్ అధికారులు నాగరాజు రవికుమార్ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గంగుల ఎల్లయ్య యాదవ్ కలిసి లోతట్టు ప్రాంతంలో అడవి అంత సంచరించి ఆలయానికి వెళ్లేందుకు నూతన దారిని చూడడం జరిగింది. ప్రతి గురు ఆదివారాల్లో సుమారు 500 కు పైగా వస్తున్నటువంటి భక్తులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కూడా ఏదేని అత్యవసర పోయిన పరిస్థితుల్లో గాని తమ వారితో వివిధ అంశాలను చర్చించడానికి కానీ రాస్తా లేని కారణంగా భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆలయ కమిటీ చైర్మన్ తెలియజేశారు. చిన్న దోర్నాల వైపు నుంచి ఈరోజు తలనూతల వరకు ప్రయాణం చేసినటువంటి చైర్మన్ ఫారెస్ట్ అధికారులు నూతన రస్తా గురించి సర్వే చేయడం జరిగింది. రానున్న రోజుల్లో తప్పకుండా మార్కాపురం వైపు నుంచి వెళ్లాలనుకుంటున్నటువంటి కాటంరాజు




భక్తులు తిరుణాల సమయంలో గానీ మిగతా రోజుల్లో గాని ఎలాంటి ఇబ్బందులు పడకుండా నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ రోడ్డు కోసం సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతూ వినతి పత్రాలు ఇస్తున్నది. త్వరలో మార్కాపురం సబ్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు కలిసికట్టుగా ఆలయానికి వెళ్లే దారికి నూతన మార్గాన్ని అన్వేషించి తారు రోడ్డు నిర్మాణాన్ని వేయించవలసిందిగా కోరుతున్నాము. ఇప్పటికే ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ బాబు ఆలయానికి ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయడంలో తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఉచితంగా జెసిబి ని కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఉన్నారు. మార్కాపురం డివిజన్లోని యాదవ యాదవ కాటమరాజు గంగాభవాని దేవతల భక్తులు అందరూ కలుసుకొని అందరి సహకారం తీసుకుని కాటంరాజు ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో చేపట్టాలని నూతన కమిటీ అధ్యక్షుడు గుమ్మా గంగరాజు యాదవ్ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ గంగుల ఎల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా అందరికీ విన్నవించారు.

## భక్తిశ్రద్ధలతో రంగయ్య అప్పారావుపేట గ్రామంలో గంగానమ్మకు ఆషాడం సారె



హనుమాన్ జంక్షన్,జూలై 12 (వార్తాప్రభ) : బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నుండి గ్రామ దేవత గంగానమ్మకు సారె డప్పు వాయిద్యాలతో గ్రామంలో ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా బయలుదేరిన భక్తులు అమ్మవారి నామస్మరణ చేస్తూ గ్రామ పొలిమేరలో ఉన్న జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ దేవత గంగానమ్మకు సారెను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ గ్రామంలో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం గంగానమ్మకు ఆషాడం సమర్పిస్తున్నారని. ఈ సంవత్సరం కోదండ రామస్వామి దేవాలయం నుండి సారె పంపించడం జరిగింది. అమ్మవారికి చీర, రవిక, గాజులు, గోరింటాకు, తిలకం, కాటుక, నెయిల్ పాలిష్, పొంగళ్ళు,చలిమిడి, అరిసెలు, లడ్డు, గారెలు, పూర్ణాలు, ఉండ్రాళ్ళు, పానకం, పులిహోర, పాయసం, దద్దోజనం, పువ్వులు,అరటి పండ్లు, పండ్లు తమలపాకులు, ఖర్జూరం, పసుపు కొమ్ములు, అమ్మవారికి సారెగా పంపించడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ ఆధునిక జీవనవిధానంలో నిత్యం మనిషి ఎదుర్కొనే మానసిక సంఘర్షణలు, ఒత్తిడిలను దూరంచేసి ప్రశాంతతను కల్పించేందుకు, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక, ధార్మిక చింతన పెంపొందించి తద్వారా సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు శ్రీ కోదండరామ స్వామి ఆలయం కమిటీ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లింగం పిచ్చేశ్వరరావు, ఉపాధ్యక్షులు పొట్లూరి నాగమల్లేశ్వరి, కార్యవర్గ సభ్యురాలు కొల్లిపర రత్న మాణిక్యం, మారుతి రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి వెంకటేశ్వరరావు, శ్రీశైలం పొట్లూరి సీతారాం ప్రసాద్, పొట్లూరి శ్రీరామ్మూర్తి, పరుచూరి వెంకట సుబ్బమ్మ, కాట్రగడ్డ కృష్ణకుమారి, కొమ్మినేని విజయలక్ష్మి, సజ్జా రంగవద్దని, దొడ్డపనేని భారతీయ లక్ష్మి, దొడ్డపనేని విమల, దొడ్డపనేని దుర్గ, మున్నంగి శివకుమారి, తుమ్మల దమయంతి, కొల్లిపర భవాని, కొల్లిపర దేవి, కొల్లిపర రంగమ్మ, కొత్తపల్లి ప్రమీల, లింగం జ్యోతి, పరుచూరి రాజేశ్వరి, మల్లాది రేణుకమ్మ, వక్కలగడ్డ లక్ష్మి, నగుళ్ళ అన్నపూర్ణ, నల్లిబోయిన ఈశ్వరమ్మ, నల్లిబోయిన నాంచారమ్మ, కొమ్మినేని శివ, సజ్జా దిలీప్, ఊటుకూరు శేఖర్, కొల్లిపర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మూడు యూనిట్లకు 313 రూపాయలు బిల్లా!

విస్సన్నపేట,జూలై 12 (వార్తాప్రభ) : మూడు యూనిట్ల విద్యుత్తు బిల్లుకు 313 రూపాయలు బిల్లు రావటం షాకుకు గురిచేస్తుందని సర్వత్రా అంటున్నారు. 72 70-72 67=3 యూనిట్లకు పెండింగ్ లేకపోయిన ఈ విద్యుత్ విధానం వినియోగదారులు తలలు పట్టుకుంటున్నారు. బ్యాంకు రుణంతో సోలార్ కనెక్షన్ పెట్టించుకుని ఉంటే ఈ ఇబ్బందులు ఉండేవి కాదని పలువురు అనుకుంటున్నారు.




## మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ,జూలై 12 (వార్తాప్రభ) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని సీఎం చంద్రబాబు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు. స్థానిక 7వ డివిజన్ రేచర్ల పేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేస్తూ లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో అంబటి సత్యనారాయణ చిన్న, బొచ్చా దాసు, కొల్లు కుమారి, కోలా ఎల్లారావు, MA తాజీద్దీన్, బత్తున ఉమ, సామంతుల నాగేంద్ర ప్రసాద్, పొట్నూరి వరప్రసాద్, లాలు, బాబులు, డోకుబుర్ర రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పాడ చేనేత రంగం అభివృద్ధికి ముందడుగు

● అధ్యయనానికి త్వరలో కేంద్ర సాంకేతిక కమిటీ పర్యటన ● ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



కాకినాడ,జూలై 12 (వార్తాప్రభ) : దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఉప్పాడ చేనేత రంగాన్ని అభివృద్ధి చేసి చేనేత కార్మికుల జీవనోపాధిని మరింత మెరుగుపరిచేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. యు.కొత్తపల్లి మండలంలో ఉప్పాడ తో పాటు అనేక గ్రామాల్లో చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులను ఆదుకునేందుకు నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మంజూరు చేసి నిధులు మంజూరు చేయాలని గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలో కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. ఈ పథకం అమలైతే రూ.15 కోట్లు నిధులు మంజూరు అవుతాయని, ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 12 కోట్లు కాగా మిగిలిన 3 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ నిధులతో ఉప్పాడ లో చేనేత రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా అభివృద్ధి చేయడంతో పాటు ఈ రంగాన్ని ఆధారపడి జీవిస్తు న్న సుమారు 700 మంది చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలుగుతు న్నారు. నిధులు మంజూరు కోసం పలుమార్లు కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయగా సానుకూ లంగా స్పందించిన కేంద్రం త్వరలో చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న వీవర్స్ సర్వీస్ సెంటర్, జోనల్ డైరెక్టర్ నేతృత్వంలో సాంకేతిక కమిటీని ఉప్పాడలో పర్యటించి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. త్వరలోనే సాంకేతి కమిటీ ఉప్పాడ తదితర గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరిస్తుందని, కమిటీ నివేదిక ఆధారంగా కేంద్రం నిధులు విడుదల చేస్తుందని అందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## ఇంటి దొంగ అరెస్టు 50 లక్షల చోరీ సొత్తు స్వాధీనం : ఎస్పీ కృష్ణారావు




అమలాపురం,జూలై 12 (వార్తాప్రభ) : ఇంటిలో నమ్మకంగా ఉంటూ దాదాపు 50 లక్షల రూపాయల విలువైన బంగారాన్ని దోచుకున్న ఇంటి దొంగను పెట్టేశారు. ఇంట్లో పని చేస్తూ ఈ నేరానికి పాల్పడ్డాడు. వారం రోజుల్లోనే ఆ దొంగను పట్టుకుని రామచంద్రపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు వివరాలను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు పాత్రికేయులకు వివరించారు. రామచంద్ర పురం జెడ్పీ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దొంతంశెట్టి శ్రీనివాస్ రామదుర్గ వీధి, శోభా హాస్పిటల్ వెనుక నివాసం ఉంటున్నాడు. ఈ నెల 3 వ తేదీన ఫిర్యాదుదారుడు దొంతంశెట్టి శ్రీనివాస్ తన భార్య అనారోగ్యంతో బాధపడుతుండగా విశాఖపట్నం వెళ్లి 7 వ తేదిన రామచంద్రపురానికి తిరిగి వచ్చాడని ఎస్పీ తెలిపారు. తన సేవకురాలి ద్వారా కొంతమంది తెలియని నేరస్థులు ఇంటి తలుపును పగలగొట్టారని తెలుసుకున్నాడు. ఇంటి ప్రధాన ద్వారం స్క్రూడ్రైవర్ తో తెరిచి, తలుపు హ్యాండిల్ తీసివేసి, లోపలికి ప్రవేశించాడని ఎస్పీ తెలిపారు. ఇంటిలో 50 లక్షల బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దర్యాప్తు చేయగా ఇంటిలో పని చేసే దేవగుప్తం వీరభద్రరావు పై అనుమానం వచ్చింది. అతని అదుపులోనికి తీసుకుని ప్రశ్నించగా బంగారం గు మట్టురట్టు అయింది. అతని వద్ద నుంచి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కృష్ణారావు తెలిపారు. రామచంద్రపురం డి.ఎస్.పి.రఘువీర్ నేతృత్వంలో రామచంద్రపురం సిఐ వెంకట నారాయణ, క్రైమ్ సీఐ గజేంద్ర కుమార్, రామచంద్రపురం ఎస్సై నాగేశ్వరరావు ఏఎస్ఐ బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ వీరబాబు, కానిస్టేబుల్ సూరిబాబు, ఏసు కుమార్, లోవరాజు, అర్జున్ ,జాఫర్ హుస్సేన్ లు ఈ నేరాన్ని చేధించారని వారిని తాను అభినందిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

## హమాలీ (ముఠా) వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా మహాసభ జయప్రదం చేయండి

తిరువూరు,జూలై 12 (వార్తాప్రభ) : 2025 జూలై 15 పట్టణంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఎన్టీఆర్ జిల్లా మహాసభను హమాలీ/ ముఠా కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయండి. తిరువూరు మండల ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిరువూరు ముఠామేస్త్రిలు చీరాల సెంటర్లో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎస్సీ భద్రం ,బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ముఠా కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు సంక్షేమ నిరంతరం పోరాడుతున్న ఎన్టిఆర్ జిల్లా హమాలీ (ములా) వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా 4వ మహాసభజూలై 15 మంగళవారం ఉదయం 10 గంటల నుండి తిరువూరు పట్టణంలో జరగనున్నది. ఈ మహాసభలో అన్ని రకాల ముఠా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాము. ఎగుమతులు, దిగుమతుల్లో ముఠా కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ కాటా, షాపులు, రైతు బజార్లు, ఆల్మాల్స్, పౌరసరఫరాల సంస్థ (సివిల్ సప్లై), సెంట్రల్ వేర్ హౌస్ (సిడబ్ల్యుసి), స్టేట్ వేర్ హౌస్ (ఎస్డబ్ల్యుసి), వ్యవసాయ మార్కెట్ యార్డు (ఎఎంసి) తదితర గోడౌన్లలో వివిధ రకాల ముఠా కార్మికులు జిల్లాలో వేలాది మంది పనిచేస్తున్నారు. అపరిమితమైన పనిగంటలు, అధిక బరువులు మోయడంతో కీళ్ళ కండరాల జబ్బులతో అనారోగ్యం పాలవుతున్నారు. తక్కువ వయస్సులోనే వృద్ధాప్య



లక్షణాలు వచ్చేస్తున్నాయి. ప్రమాదాల బారినపడి చనిపోతున్నా/ గాయపడినా యాజమాన్యాలు గానీ, ప్రభుత్వాలు గానీ పట్టించుకోవడం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడిచినా ముఠా కార్మికులకు ఏ చట్టాలు అమలు చెయ్యకుండా పాలకులు దగా చేస్తున్నారు. కార్మికవర్గం పోరాట ఫలితంగా మన రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ముఠా, జట్టు, హమాలీ కార్మికుల సంక్షేమ చట్టం 1976లోనే చేశారు. 2008లో వామపక్ష పార్టీల మద్దతుతో నడిచిన కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వం అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రతా చట్టాన్ని చేసింది. కానీ వీటి ద్వారా ఏవిధమైన ప్రయోజనాలు కల్పించలేదు. చట్టం అమలు కోసం అవసరమైన నిధులను కేటాయించలేదు. 2024 ఎన్నికల సందర్భంగా ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం కూటమి మానిఫెస్టోలో చెప్పింది. అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా హామీ అమలుకు నోచుకోలేదు. సంక్షేమబోర్డు ఊసేలేదు. ముఠా ఆటోలు, ట్రాలీలపై విపరీతమైన చలానాలు, పోలీసు కేసులు పెట్టి వేధిస్తున్నారు. పనిగంటలు అమలుకావు. హమాలీల శ్రమ ఫలితంగా సంస్థలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్లాది రూపాయలు ఆదాయం సమకూరుతున్నా వీరి సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదు. ముఠా కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం యూనియన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాడుతున్నది. ఈ నేపథ్యంలో 2025 జూలై 15న తిరువూరు పట్టణంలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే ఎన్టిఆర్ జిల్లా హమాలీ (ముఠా) వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహాసభలో ముఠా కార్మికులకు సంక్షేమబోర్డు సాధన, హక్కుల పరిరక్షణ కోసం కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. కావున ఈ మహాసభలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి తిరువూరు మండలం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏం బాబు, కార్యదర్శి మరకాల ఇశ్రాయేలు, ముఠా నాయకులు ఆకుల రామారావు, లాలయ్య తుపాకుల శ్రీనివాసరావు వెంకటనారాయణ ఎం శ్రీను బజార్ లోకేశ్వరావు షేక్ ఇబ్రహీం మరియు ముఠామేస్త్రిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించినందుకు కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ



**మందమర్రి జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకున్న ందుకు గాను మందమర్రి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు స్వీట్ పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. మందమర్రి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు కేక్ కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కి బీసీల రిజర్వేషన్ 42 శాతం నిర్ణయించినందుకుగాను ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడం చాలా ఆనందకరంగా ఉందని వ్యక్తపరిచారు. ఇది పూర్తిగా బీసీల విజయం గా అభివర్ణించారు. జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జరిపిన పోరాటం వల్లనే రిజర్వేషన్ సాధించామని ఎందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్ బీసీలు సాధించడం ఆపై వెనువెంటనే స్థానిక సంస్థ ఎన్నికల్లో అమలు చేయడం బీసీలకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ కోశాధికారి గుడ్ల శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బేరవేణుగోపాలరావు, ఏదులాపురం రాజు, శేఖర్, వాయిస్ ప్రెసిడెంట్ దేవులపల్లి ప్రభాకర్ కార్యదర్శి నర్సోజి, పోలు సంపత్, తదితరులు పాల్గొన్నారు

## అందరికీ ఆదర్శం బీర్ల అయిలయ్య





**యాదాద్రి భువనగిరి జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆలేరు పేద ప్రజలకు జీతాన్ని అంకితం చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేగా ప్రభుత్వం నుంచి వచ్చిన జీతాన్ని ప్రతినెల ఆలేరు నియోజకవర్గం లోని పేద ప్రజలకు పంపిణీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. దేశంలోనే ఏ ప్రజా ప్రతినిధి కూడా ఇప్పటివరకు ఇలాంటి సంచలన నిర్ణయం తీసుకున్నట్టు లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపుగా 18 నెలల జీతాన్ని పేదలకు పంపిణీ చేశారు.. ప్రభుత్వం నుంచి వచ్చే జీతంలో కేవలం 9 రూపాయలు మాత్రమే తన అవసరాల కోసం తీసుకుంటూ మిగతా డబ్బులను నియోజకవర్గంలోని పేద ప్రజల అభ్యున్నతి కోసం ఖర్చు చేస్తున్న ఐలయ్యకు అందరూ హాట్స్ ఆఫ్ చెప్పాల్సిందేకాగా శనివారం రోజు ఆలేరు మండలం కొలనుపాక గ్రామం రాకేష్ అనే నిరుపేద విద్యార్థికి బిటెక్ చదువు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్యతన నెల జీతంలో నుండి ఆర్థిక సహాయం అందజేశారు. తన తండ్రి నగేష్ కు కళ్ళు కనిపించకపోవడంతో తో ఎలాంటి ఉపాధి లేదు దీంతో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారు ఆశ్రయించారు. బీర్ల అయిలయ్య తన నెల జీతంలో నుండి వారికి సహాయం అందజేశారు..శుక్రవారం రోజు ఆలేరు మండలం లోని మందనపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన అయిల వినోద్, బేతి ఆంజనేయులు ఇరువురి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారుఇంతే కాకుండా మరెన్నో సేవల కార్యక్రమలు ఆర్థిక సహాయంలు చేస్తున్నారు.

## దేవస్థానం నందు గతంలోఉన్నటువంటి శంకుచక్రనామములను పునరుద్ధరణ



**యాదాద్రి భువనగిరి జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చేస్తూ భక్తులు దూరం నుంచి కూడా తిలకించే విధముగా శ్రీ స్వామి వారిని స్మరించుకొనుటకు అనుకూలంగా గతంలో ఏర్పాటు చేసిన మాదిరిగా కొండపైన ప్రసాద విక్రయం పై భాగంలో ఏర్పాటు చేయుటకు గాను ప్రధాన అర్చకులు, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, దేవాదాయ శాఖ స్థపతి మరియు శ్రీ భాస్కరాయని నరసింహ మూర్తి అనువంశిక ధర్మకర్త వారితో సమావేశం ఏర్పాటు చేసి శంకు -చక్ర- నామాలను పునరుద్ధరణ చేయుటకు నిర్ణయం గైకొనబడినది.



## రక్తం ఇస్తామంటూ మోసం చేస్తున్న ముఠాలు

***ఇటీవల కాలంలో పెరిగిపోతున్న ఘటనలు***

***డబ్బులు ఇచ్చి, అల్లాడిపోతున్న బాధితులు***



**హైదరాబాద్, జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఓ వైపు ప్రాణం పోతున్న వారు రక్తం కోసం ఎదురు చూస్తుంటే.. ఇదే అవకాశంగా తీసుకుని వారి దగ్గర నుంచి డబ్బులు దండుకుంటున్నారు కొందరు దుర్మార్గులు. మానవత్వానికి మాయనిమచ్చగా మిగులుతూ.. నిలువెల్లా దోపిడీ చేస్తున్నారు. ఫలానా వ్యక్తి ఆసుపత్రిలో చావు బతుకుల్లో ఉన్నాడు.. ఈ గ్రూప్ రక్తం కావాలని రోగి సంబంధీకులు వాట్సాప్ గ్రూపుల్లో రిక్వెస్ట్ లు పెడుతుండటం మనం చూస్తూనే ఉంటాం. ఇదే అవకాశంగా, కొందరు ముఠా తాము రక్తదానం ఇస్తామంటూ వారికి ఫోన్ చేసి ఆశపెడుతున్నారు. అయితే, తాము ఊరి నుంచి రావడానికి కారు ఛార్జీలు ఇవ్వాలని కోరుతుండటంతో.. రోగి తరపు వారు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తున్నారు. అనంతరం, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుంటున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ట్రూ హెల్పింగ్ హాండ్స్ ఛైర్మన్ మారమోని శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు గోగిఖర్ రోహిత్ , జాయింట్ సెక్రెటరీ బైకానీ శ్రీశైలం యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆపదలో ఉన్నవారిని ఇలా మోసం చేసేవారిపై పీడీ చట్టాలు ప్రయోగించి అత్యంత కఠినంగా శిక్షించాలని కోరారు.

## ఎక్స్వీస్ సెలూన్ అండ్ స్పా శుభారంభం.

***ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఎం బిక్షపతి యాదవ్ మరియు పలువురు కార్పొరేటర్ లు***



**శేరిలింగంపల్లి,జులై 12 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్విస్ సెలూన్ , స్పా ప్రారంభోత్సవంలో శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథులుగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి,యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నూతన వ్యాపార రంగంలో అడుగుపెట్టిన నరేందర్ యాదవ్ వ్యాపారం అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కేశాలంకరణకు పెరుగుతున్న ప్రాధాన్యం,వ్యక్తిగత శ్రద్ధకు అవసరమైన సౌందర్య సేవలను సమకాలీన సదుపాయాలతో వినియోగదారులకు అందించాలన్నారు.ఈ సెలూన్ , స్పా యువతకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని,మోడ్రన్ హైజీనిక్ సదుపాయాలతో అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.ఈ ప్రాంతంలోని యువత,మహిళలకు అందుబాటులో,నాణ్యమైన సేవలు అందించే కేంద్రంగా ఎక్స్విస్ సెలూన్ , స్పా నిలవాలని కోరారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ స్థానిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షులు హనుమంత్ నాయక్,సీనియర్ నాయకులు శ్రీనివాస్,నర్సింగ్ నాయక్,ప్రకాశ్,సుమన్,ఆదిత్య ,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్







**నిజాంపేట్ జూలై 12 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి,ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ వాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శనివారం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ లో పర్యటించారు. గేటెడ్ కమ్యూనిటీ ప్రజల రహదారి సమస్యను తెలుసుకొని ఆ ప్రాంతం ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా 100 అడుగుల రహదారి ప్రవేశపెట్టే ప్రయత్నాలు నిలిపివెయ్యాలని సంబంధిత అధికారులను కోరారు..ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ...ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా ఏర్పాటు చేసే రహదారి ప్రయత్నలను తీవ్రంగా ఖండించారు. రియల్ ఎస్టేట్ భడా వ్యాపరులు వారి స్వలాభ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుత్రోవ్వా పట్టించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రణీత్ ఆంటీలియా కాంపౌండ్ వెనుక భాగంలోని భూమి సర్వే నం.170, ఉప సర్వే నంబర్లు, నిషేధిత జాబితాలో ఉన్నాయని..అదేవిధంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ భూమిని సర్వే జరిపించి మల్లంపేట నివాసితుల కోసం కమ్యూనిటీ హాల్ / ఫంక్షన్ హాల్ వంటి ప్రజా ప్రయోజనార్ధ కార్యక్రమాల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు రాజ్ రెడ్డి, కమ్యూనిటీ వాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరుణించని కాలం.. కలిసొచ్చేనా మీనం

**జగిత్యాల ధరూర్‌క్యాంపు, జూలై 12 (వార్తాప్రభ) :** ఆశించిన మేర వర్షాలు కురుస్తుండటంతో కొన్నేళ్లుగా జిల్లాలో లక్ష్యానికి మించి చేపల ఉత్పత్తి జరుగుతోంది. ఈ ఏడాది జులై రెండో వారానికి చేరినా లోటు వర్షపాతమే ఉండటంతో ప్రధాన ప్రాజెక్టులతో పాటుగా చెరువులు, కుంటలు వెలవెలబోతున్నాయి. దీంతో ఈ ఏడాది చేపల పెంపకంపై నీలినీడలు కమ్ముకున్నాయి.జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 11,612 టన్నుల చేపల ఉత్పత్తిని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు 763 చెరువుల్లో 1.59 కోట్ల పిల్లలను వదలాలని అధికారులు నిర్ణయించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుతో వెల్గటూరు, ధర్మపురి మండలాల పరిధిలోని గోదావరిలో ఏడాది పొడవునా నీరుంటోంది. ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, రాయికల్, బీర్‌పూర్ మండలాలను ఆనుకొని నది ప్రవహిస్తోంది. 69 కి.మీ. పొడవున్న వరద కాలువలో నిండుగా నీరుండటం, ఎస్సారెస్పీ నీటితో చెరువులను నింపటం, జిల్లాలో 1,221 గొలుసుకట్టు చెరువులుండటం, వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణం వంటి అవకాశాలు చేపల ఉత్పత్తికి సానుకూలంగా ఉన్నాయి.జిల్లాలో 270 పురుష, మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలున్నాయి. ఇందులోని 19 వేల మంది సభ్యులు చేపల వేట, విక్రయంతో ఉపాధి పొందుతున్నారు. గతేడాది జిల్లాలో లక్ష్యానికి మించి 9,150 టన్నుల చేపలు, 400 మెట్రిక్ టన్నుల రొయ్యలు ఉత్పత్తి కావడంతో ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి చేశారు. రహు, కట్ల, జల్ల, బొమ్మె, మ్రిగాల, కొరమీను తదితర రకాల చేపలు ఇక్కడి జలాల్లో ఎక్కువగా పెరుగుతాయి. ఈ ఏడాది చేప, రొయ్య పిల్లల ఉచిత పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పలు చోట్ల గంగపుత్రులు, ముదిరాజ్‌ల మధ్య విభేదాలు పరిష్కరించాల్సి ఉంది. నాణ్యమైన, నిర్దేశిత పరిమాణం కలిగిన పిల్లలను పంపిణీ చేస్తేనే ఎదుగుదల బాగుంటుంది. చేప పిల్లలకు బదులుగా నగదు ఇవ్వాలన్న ప్రతిపాదనలనూ ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇటీవల రూ.50 కోట్లతో రాయితీపై వలలు, వివిధ పరికరాలు, యంత్రాలు, మొబైల్ మార్కెట్లు మంజూరు చేశారు. మిగిలిన దరఖాస్తుదారులకు కూడా మంజూరు చేయాల్సి ఉంది. 2020-21 నుంచి ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన ద్వారా మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం, ఇతరులకు 40 శాతం రాయితీపై చేపల చెరువుల నిర్మాణం, హేచరీల ఏర్పాటు వంటి పథకాన్ని కొనసాగించాలని మత్స్యకారులు కోరుతున్నారు .మత్స్యకారులకు బీమా వర్తింపు, చేపల విక్రయ అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నట్లు మత్స్యశాఖ జిల్లా అధికారి సురేశ్ తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పిఆర్ఓ రామకృష్ణను పరామర్శించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే అయిలయ్య



**యాదాద్రి భువనగిరి జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్ట లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఉప ముఖ్యమంత్రి పిఆర్వో దుడుక రామకృష్ణను శనివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట పిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ముక్యర్ల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాండవుల సత్య ప్రకాష్, కళ్ళెం జహంగీర్, ఇంజ నరేష్, ప్రశాంత్, కోల కృష్ణ తదితరులు ఉన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## తెలంగాణ రాష్ట్ర స్థాయి సిప్ అబాకస్ కాంపిటీషన్లో ప్రతిభ చాటిన రామంతపూర్ అంబర్పేట్ విద్యార్థులు



**రామంతపూర్ జూలై 12:(వార్తా ప్రభ)** సీప్ అబాకస్ తెలంగాణ రాష్ట్రస్థాయి కాంపిటీషన్లో లో రామంతపూర్ మరియు అంబర్పేట్ కి చెందిన సిప్ అబాకాస్ ఇనిస్ట్యూట్ స్వప్న మేడం ఆధ్వర్యంలో శంషాబాద్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సిప్ అబాకాస్ పోటీల్లో రామంతపూర్ మరియు అంబర్పేట్ విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొని వారి యొక్క ప్రతిభ చాటుకొని ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రామంతపూర్ సిప్ అబాకస్ ఇనిస్ట్యూట్ స్వప్న మేడం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినిలు సిప్ అబాకస్ నేర్చుకోవడం వల్ల జ్ఞానం పెంపొందుతుందని వారి యొక్క జ్ఞాపక శక్తి పెరుగుతుందని వారి ఆలోచన విధానం చురుగ్గా ఉంటుందని అంతేకాకుండా ప్రతి ఒక్క పేరెంట్స్ అబాకస్ శిక్షణ కేంద్రాలకు పంపించాలన్నారు ఈ కాంపిటీషన్లో సహకరించిన పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన షిప్ అబాకాస్ మేడం స్వప్న .ఈ పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, మెడల్స్, షీల్డ్స్ అందజేసిన సిప్ అబాకాస్ యాజమాన్యం.

## అలరించిన “ఆచార్య అభినందనం”కార్యక్రమం








**శేరిలింగంపల్లి,జులై 12 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో గురుపూజోత్సవం రెండవ రోజు సందర్భంగా “ఆచార్య అభివందనం' 'కార్యక్రమం లో కందుల కూచిపూడి నాట్యాలయం గురువు రవి కూచిపూడి శిష్య బృందం వారి గురువు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్ అవార్డీ డాక్టర్ వేదాంతం సత్య నృసింహ శాస్త్రి కి ఘనంగా సత్కరించారు.ముఖ్య అతిధులు గా డాక్టర్ బాల కృష్ణన్ నాయిర్ డైరెక్టర్ ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియన్ ఇన్ఫర్మేషన్,గురువులు రఘుపాత్రుని శ్రీకాంత్,కుమారి కొక విజయలక్ష్మి,నల్లమోలు శ్రీ లక్ష్మి,ప్రిన్సిపాల్ శోభారాణి విచ్చేసి గురు వందన సమర్పించారు.రవి కూచిపూడి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శనలో మూషిక వాహన,పుష్పాంజలి,మహా గణపతి, జతిస్వరం,వినరో భాగ్యము, వచ్చెను అలిమేలు మంగ,అన్నపూర్ణే విశాలాక్షి,తక్కువేమి మనకు,వెడలేరా వయ్యారాలు, ఇందరికి అభయమిచ్చు,కృష్ణం కలయసఖి,కృష్ణం లీలలు,తిల్లాన అంశాలను లాస్య,కమల,స్తుతి,నాగ సాహితి,మధు వైష్ణవి,జాహ్నవి,వర్ష, మణిమాల నిదున,వాసవి,చార్వి, జోషిత, మిత్రవింద,శ్రీలేఖ, మధులిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## నెల రోజుల పాటు సెలవులో వీసీ సజ్జనార్

***రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి సురేంద్ర మోహన్‌కు తాత్కాలిక బాధ్యతలు***



**హైదరాబాద్ , జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2021 నుండి టీజీఎస ఆర్టీసీ ఎండీగా సజ్జనార్వ్యక్తిగత కారణాలతో సెలవులకు సజ్జనార్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు పాటు సెలవులు మంజూరు చేసింది. సజ్జనార్ సెలవుల్లో ఉండనున్న ఈ నెల రోజులు టీజీఎస్ఆర్టీసీ ఇన్‌ఛార్జ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్ర మోహన్ వ్యవహరించనున్నారని తెలుస్తోంది.సజ్జనార్ 2021 నుండి టీజీఎస్ఆర్టీసీ ఎండీగా కొనసాగుతున్నారు. ఆర్టీసీని ఆర్థిక స్థిరత్వం దిశగా నడిపించడంతో పాటు ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యార్థం ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సెలవులపై వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఆయన వ్యక్తిగత కారణాలతో సెలవులు తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఎడిటోరియల్

## బాబు పాలనను అలా పోల్చిన జగన్!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ కూటమి పాలన మీద వైసీపీ అధినేత జగన్ నిప్పులు చెరిగారు. ఎక్స్ వేదికగా ఆయన బాబు మీద ఒక స్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘమైన ట్వీట్ ని కూడా పోస్ట్ చేశారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదని బాబు రాష్ట్ర యంత్రాంగం అండతో ప్రజాస్వామ్య శక్తులను అణచివేయడం చేస్తున్నారని జగన్ నిందించారు.దానికి ఆయన ఒక అద్భుదు ఉదాహరణలను చూపించారు. తాను ఎపుడు పర్యటనలకు వెళ్ళినా వివాదాలు రాజేయడం ఆయన గుర్తు చేశారు పైగా పోలీసులను అడ్డు పెట్టుకుని ఇదంతా చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో విపక్షం ప్రజల వద్దకు వెళ్ళడం హక్కుగా ఆయన చెప్పారు.ఆ స్వేచ్ఛ ఉండాల్సిన చోట బాబు మాత్రం దానిని లేకుండా చేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించుకుని తన ప్రభుత్వం మీద ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడకూడదన్నట్లుగా బాబు వ్యవహరిస్తున్నారు అని జగన్ అన్నారు.నిజానికి ప్రశ్నించేదుకు, నిరసన తెలిపేందుకు అలాగే తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు ఒక చోట సమావేశమయ్యేదుకు ప్రతీ ఒక్కరికీ హక్కు ప్రజాస్వామ్యం లో ఉందని ఆయన అన్నారు. అలా అలా ప్రతీ పౌరుడూ తన భావాలను వ్యక్తం చేయడానికి అవకాశం ప్రజాస్వామ్యం ఇచ్చిందని జగన్ అన్నారు. కానీ ఏపీలో మాత్రం చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం నియంతృత్వ పోకడలనే అమలు చేస్తోందని జగన్ అన్నారు. బాబు పాలన యావత్తు నియంత పోకడలతో సాగుతోందని ఆయన అభివర్ణించారు.బాబు నాయకత్వంలోని నిరంకుశ పాలన అనే భారీ బరువు కింద ప్రజాస్వామ్యం నిర్దాక్షిణ్యంగా నలిగిపోతోందని జగన్ తన ట్వీట్ లో స్పష్టం చేశారు. ఈ క్రమంలో పోలీసుల అధికారాన్ని దుర్వినియోగం చేయడం స్పష్టంగా కనిపిస్తోంది అని ఆయన అన్నారు.రాష్ట్రంలో చట్టబద్ధమైన ఆందోళనలను నిర్వహించుకునే అవకాశం లేకుండా పోయిందని ఆయన అన్నారు. ప్రతిపక్షాన్ని పట్టుకుని అణచివేతకు గురి చేస్తున్నారని అడుగడుగునా వేధింపులు ఎదురవుతున్నాయని జగన్ అన్నారు. అంతే కాదు కల్పితమైన కేసులను చట్టపరమైన కేసులుగా ముందుకు తెస్తున్నారని అన్నారు ఇదంతా ఉద్దేశ్యపూర్వకంగా ప్రజాస్వామ్య స్వేచ్ఛపై జరుగుతున్న అతి పెద్ద దాడిగా ఆయన పేర్కొన్నారుదానికి ఆయన కొన్ని ఉదాహరణలు ఉముందుంచారు. తాను ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు జిల్లాలోని మిర్చి యార్డుకు వెళ్ళాను అని అక్కడ మిర్చీ రైతుల కష్టాలను తెలుసుకోవడానికి వెళ్తే తన మీద ఒక కేసు పెట్టారని అన్నారు.అలాగే ఈ ఏడాది ఏప్రిల్ 8న రామగిరిలో టిడిపి అనుచరులు దారుణంగా వైసీపీ నాయకుడు బీసీ వర్గానికి చెందిన నాయకుడు కురుబ లింగమయ్య ని హత్య చేశారని, తాను ఆ కుటుంబాన్ని ఓదార్చడానికి నేను రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తే రాప్తాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తోపదుర్తి ప్రకాష్ రెడ్డిపై కూడా ఒక కేసు నమోదు చేశారు అని జగన్ గుర్తు చేశారు.అదే విహంగా జూన్ 11న తాను ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనకు వెళ్ళి అక్కడ రైతులను పరామర్శిస్తే ఏకంగా మూడి కేసులు పెట్టి పదిహేను మంది రైతులను జైలులో పెట్టారని జగన్ ఆరోపించారు. అలాగే మరో నలుగురిని ఇదే సంఘటనలో మందిని అరెస్టు చేశారని అయితే న్యాయస్థానాలు వారు రిమాండ్ నిరాకరించారని జగన్ అన్నారు. ఈ విషయంలో కోర్టులకు ధన్యవాదాలు అని ఆయన చెప్పారు.ఇక జూన్ 18న తాను సత్తెనపల్లి పర్యటన చేసి పోలీసుల వైఖరి వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ఓదార్చానని ఆ సమయంలో కూడా అయిదు కేసులు నమోదు చేసి 131 మందికి నోటీసులు జారీ చేశారని జగన్ అన్నరు. ఇక తాజాగా ఈ నెల 9న తాను బంగారుపాళ్యం మామిడి రైతులకు మద్దతుగా అక్కడ పర్యటనకు వెళ్తే మరో ఐదు కేసులు నమోదు స్థానికంగా ఉన్న వారి మీద పెట్టారని జగన్ వివరించారు. ఇలా ఈ కేసులో ప్రస్తుతం 20 మందికి పైగా పోలీసు కస్టడీలో ఉన్నారని ఆయన చెప్పారు. అయినప్పటికీ గత రెండు రోజులుగా వారిని అధికారికంగా అరెస్టు చేసినట్లు చూపలేదని కోర్టు ముందు సైతం హాజరుపరచలేదన్ జగన్ ఆరోపించారు.ఇలా ఈ అయిదు సంఘటనలలో కేసులు పెట్టడం అరెస్టులు చేయడం ద్వారా విపక్షాన్ని నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని జగన్ అన్నరు. ఇది చాలా స్పష్టంగా కనిపిస్తోంది అని ఆయన అన్నారు. స్వేచ్ఛ మీద దాడులు ఏకపక్షంగా జరుగుతున్నా తాము ఎదుర్కొంటామని ఆయన చెప్పారు తాను ఎక్కడా తగ్గేది లేదని జగన్ ట్వీట్ లో పేర్కొనడం విశేషం.ఇలా ఎటు చూసినా నిర్బంధాలు అనేక రకాలైన వేధింపులు ఉన్నప్పటికీ రాష్ట్రంలోని ఏకైక ప్రతిపక్ష పార్టీగా వైసీపీ తన బాధ్యతను నెరవేర్చి తీరుతుందని జగన్ పేర్కొన్నారు. మొత్తం మీద జగన్ గత అయిదు నెలలుగా తన పర్యటనల మీద కూటమి ప్రభుత్వం పెడుతున్న కేసుల మీద పూర్తి వివారాలు తనదైన శైలిలో అందించారు. మరి వీటి మీద ఆయన జాతీయ స్థాయిలో పోరాడుతారా లేక ఇదే తీరున జనం దృష్టిలో ఉంచుతూ లోకల్ గా పోరాడుతారా అన్నది చూడాలని అంటున్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ సన్నిధిలో కవులతో “”ప్రణామం”” కవి సమ్మేళనం

● ఔత్సాహిక కవులందరికి ఆహ్వానం ● నవమల్లేతీగ సాహిత్య మాసపత్రిక సంపాదకులు కలిమిశ్రీ



**విజయవాడ పశ్చిమ జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో జులై 20న ఆదివారం విజయవాడలో ఎంపిక చేయబడిన కవులతో 'ప్రణామం' కవి సమ్మేళనం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సన్నిధిలో జరుగనుందని నవమల్లెతీగ సాహిత్య మాసపత్రిక సంపాదకులు కలిమిశ్రీ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటన లో పేర్కొన్నారు. విజయవాడ నగరం నడిబొడ్డున చారిత్రాత్మక ప్రదేశం అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం పాదాల చెంతన, రోజంతా జరుగనున్న ఈ కవి సమ్మేళనంలో భాష, సామాజిక న్యాయం, దేశభక్తి, శాంతి, పర్యావరణం వంటి వివిధ అంశాలపై కవులు తమ కవితల్ని వినిపించొచ్చన్నారు. అనంతరం 18 ఎకరాల విస్తీర్ణంలో అందంగా విహార స్థలంగా నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం పార్కును చూసి తరించొచ్చు. అరుదైన లొకేషన్స్ లో తీసుకున్న మీ ఫొటోలను చిరకాలం మీ జ్ఞాపకాలలో భద్రపరచుకోవచ్చు. అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఎత్తు 125 అడుగులు. ఈ విగ్రహ పీఠం కింది భాగం 81 అడుగులు. ఇందులో గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లు నిర్మించారు. ఇందులో ఒక సినిమా హాలుతో పాటు అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన ఫొటోగ్యాలరీ, శిల్పాలు, పుస్తకాలతో కూడిన గ్రంథాలయం ఉంటాయి. కాలచక్ర మహామండల పీఠం బౌద్ధవాస్తు శిల్పకళతో దీనిని రూపొందించారు. ఇందులో చిన్నారులకు ఆటస్థలం, ఉద్యానవనం, వాటర్ ఫౌంటెన్లు ఉన్నాయి. కుటుంబ సమేతంగా వచ్చే కవులు స్మృతివనం పార్కును సందర్శించే ఏర్పాటు వుంది. పూర్తి వివరాలకు 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చని నవమల్లెతీగ సాహిత్య మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీ తన ప్రకటన లో పేర్కొన్నారు.

# అన్నార్తుల ఆకలి తీరుస్తున్న కళ్ళే లలిత ట్రస్ట్ నిర్వాహకులు

**45నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..**



**విజయవాడ పశ్చిమ జూలై 12.(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్నార్తుల ఆకలి తీర్చడంలో కళ్ళే లలిత ట్రస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దివంగత కళ్ళే లలిత భౌతికంగా దూరమై 45నెలలు గడుస్తున్నా... ప్రతి నెల కళ్ళే లలిత జ్ఞాపకార్థం పేదలకు,అన్నార్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.అజిత్ సింగ్ నగర్ దివంగత కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 45నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్తోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు అన్నసమారాధన చేయాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 39వ డివిజన్ లో తెదేపా సుపరిపాలన తొలి అడుగులు కార్యక్రమం







**విజయవాడ పశ్చిమ జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 39 వ,డివిజన్ రామమందిరం సెంటర్, కుమ్మరి వీధి, అండిమాని బ్రహ్మయ్య వీధి, నందు డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కె శివ శర్మ ఆధ్వర్యంలో శనివారం “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమం సందడి సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొని కేక్ కటింగ్ చేసి చంద్రబాబు నాయుడు చేపట్టిన తల్లికి వందనం,దీపం పథకం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్,యువతకు ఉద్యోగాలు,రైతు సంక్షేమం,అన్నా క్యాంటీన్, పునరుద్ధీకరణ,సంవత్సర పాలనలో రాష్ట్రానికి తేచ్చిన కంపెనీలు గురించి ప్రజలకు వివరించారు.అలాగేపథకాలు పై ప్రజలకు వివరించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది.కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుద్ధా సత్యనారాయణ , కామా దేవరాజు , మాజీ కార్పొరేటర్లు పత్తి నాగేశ్వరరావు , మంటి కోటేశ్వరరావు , సీనియర్ నాయకులు 40 వ డివిజన్ అధ్యక్షులు పోనుగుపాటి వెంకటసుబ్బయ్య, 52 వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబ, మల్లెపోయిన కొండ, ఏలూరు వెంకన్న, వేము రమేష్ చౌదరి, మైలవరపు వీరబాబు, పెద్ది సతీష్, బీజేపీ నాయకులు గన్నవరపు శ్రీనివాస్, జనసేన నాయకులు తోటకోటి, ఎల్లపు అంజి, 39 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నెల్లూరు వీర్రాజు (నాని), డివిజన్ ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి సాంబశివయ్య, నక్కా కృష్ణ, విస్స%శీ%శెట్టి సుబ్రహ్మణ్యం, చెరుకూరి సురేష్, భర్తవరపు కోటేశ్వరరావు, ఏలేశ్వరం వెంకటేశ్వరరావు, దొడ్డి శ్రీనివాసరావు, నక్క వెంకట్రామయ్య, జడ్డు రాజు, (యమహా), మాచవరపు సాంబశివరావు, నేరెళ్ల నవీన్, వేలమూరు అయ్యప్ప, రేగళ్ల సురేష్, రామిశెట్టి విజయ్, అన్నవరపు అబ్బయ్య, కొత్తమాసుస్వామి,కొత్తమాసు లక్ష్మీనారాయణ, మానేపల్లి సాయి ప్రభాకర్, కోసూరు తిరుమల, బూత్ కన్వీనర్లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిత్య స్వచ్ఛంద ప్రజా సేవకుడు హోంగార్డు సాయి వినయ్ కుమార్ కి అరుదైన గౌరవం





**విజయవాడ పశ్చిమ జూలై 12 (వార్తా ప్రభ ప్రతినిధి)**బతుకు దెరువ కోసం చేసేది మాత్రం విజయవాడ నగరంలో హోంగార్డుగా...కానీ ప్రజా సేవలో మాత్రం కోటీశ్వరుడు కూడా సాటిరానంత ..ఆనాటి వ్యక్తి కి పురస్కారాలు స్వచ్ఛమైన ఆక్సిజన్ లా నూతనోత్సాహం కలిగిస్తుంటాయి. విజయవాడ వన్ టౌన్,భావన్నారాయణ వీధి, రాములవారిగుడి దగ్గర ఉన్న, న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ నిర్వాహకులు సాయి వినయ్ కుమార్ గురు పౌర్ణమి సందర్భంగా మరొక అత్యుత్తమ పురస్కారమైన స్వామి వివేకానంద ఆదర్శ రత్న సమ్మాన్ అవార్డును సొంతం చేసుకున్నారు. దానితో సంస్థ విద్యార్థినీ విద్యార్థులు సభ్యులు సంస్థ సేవలకు మంచి గుర్తింపు లభిస్తున్నందుకు హర్షధ్వానాల మధ్య స్వీట్లు తినిపించుకున్నారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ 16 సంవత్సరాల క్రితం తన ముగ్గురు మిత్రులతో కలిసి రోజుకు రూపాయి చొప్పున నెలకు ముప్పై రూపాయలను తను హోంగార్డుగా ఉద్యోగం చేస్తూ వచ్చిన జీతంలో తీసి ఆడబ్బుతో సంస్థను మొదలుపెట్టారు. ఆకలితో ఉన్న వాళ్ళకి అన్నం పెడుతూ, ఎంతోమంది అనాధలకు పేదలకు,వృద్ధులకు,దివ్యాంగులకు, క్షతగాత్రులకు,హిజ్రాలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు,భోజనాలు అందిస్తూ దిన దిన ప్రవర్ధమానమై సుమారు లక్షమందికి ఉచిత భోజనం అందించారు. ఇవే కాకుండా ఈ సంస్థ ఉచిత విద్యతో పాటు అన్ని రకాల వ్యాధులకు వైద్యసహాయాన్ని పేదపిల్లలకు, వృద్ధులకు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అందించడమే కాకుండా వారికి తగిన పౌష్టికాహారాన్ని అందచేస్తూ ప్రత్యేక అవగాహన సదస్సులు పెట్టి అవగాహన కల్పిస్తూ చిల్డ్రన్స్ డే రోజున చిన్నారి మనసు అనే కార్యక్రమంతో మదర్స్ డే రోజున అమ్మ మనసు అనే కార్యక్రమంతో మరియు ఆత్మీయ చేయూత వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనకు పాటు పడుతున్నారు.ప్రజలను నిర్వీర్యం చేస్తున్న మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా పోరాడుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ,మన భరతజాతి సంస్కృతి సాంప్రదాయాలు ఆహారపు అలవాట్లపై సైతం సభలు నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా కార్యక్రమాలను చేస్తూ, విద్యార్థులలో ఉన్న ప్రతిభాపాటవాలను వెతికి తీస్తూ చాటుతూ గౌరవనీయులైన హైకోర్టు జడ్జ్ కృపాసాగర్, రిటైర్డ్ జిల్లా కోర్టు జడ్జి దాసరి బాలకృష్ణ, డాక్టర్ సమరం వంటి ఎంతోమంది ప్రముఖులతో అభినందనలు అందుకుంటూ ప్రశంసలు పొందుతున్నారు. గత ప్రభుత్వ వైద్య శాఖ నుండి ఈ సంస్థ అందించిన సేవలకు ప్రత్యేక ప్రశంసలందుకుంది .రోటరీ క్లబ్, అన్నసంతర్పణ సేవా సమితి వంటి అనేక ఎన్జీవో సంస్థల నుండి ఒకేషనల్ ఎక్సెన్స్ అవార్డు, ఉగాది పురస్కారం, బుడమేరు వారియర్స్, నెల్సన్ మండేలా ఇన్స్పైర్ అవార్డు 2025, ప్రస్తుతం స్వామి వివేకానంద ఆదర్శ రత్న సమ్మాన్ అవార్డు ఉత్తరప్రదేశ్ లోని వర్తి వెల్నెస్ సంస్థ ఈయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులు, పోలీస్, మీడియా, డాక్టర్స్, న్యాయవాదులు, రాజకీయ ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లితండ్రులు సంస్థకు వారి ఆశీర్వాదాలతో పాటు శుభాకాంక్షలు తెలియపరచారు.ప్రజా స్వచ్ఛంద సేవకుడు సాయి వినయ్ కుమార్ ఇంకా ఇంకా అత్యుత్తమ అవార్డులు సొంతం చేసుకోవాలని ఆశిద్దాం.

# ఆణిముత్యాలు




క్షమిస్తే పొరపాట్లు
అవుతారు స్నేహితులు
వెదికితే తప్పులే
పెరుగుతారు శత్రువులు
మార్చుకుంటే బుద్దులు
బాగుపడును బ్రతుకులు
లేకుంటే మాత్రం
అవుతాయి పలు ముక్కలు
మానితే చెరుపు పనులు
ఇల దురాలోచనలు
జీవుతాన క్షేమము
ఉండదోయి క్షామము
అనివార్యము ఓరిమి
అధిగమించు ఓటమి
దించుకొనుము ఒత్తడి
అగును బ్రతుకు సింగిడి

**గద్వాల సోమన్న,**
9966414580

# ఇంద్రకీలాద్రి పైకి భక్తులు సులభంగా చేరుకొనే మార్గాన్ని చూపుదాం

**ఆలయకార్యనిర్వాహణాధికారి వి కే శీనానాయక్**



**విజయవాడ పశ్చిమ జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భక్తులు సులభతరంగా ఇంద్రకీలాద్రి చేరుకోవడానికి అన్ని మార్గాలు సుగమం చేసే పనిలో అన్ని ప్రభుత్వశాఖల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ అన్నారు. శనివారం ఉదయం దేవస్థాన కార్యాలయంలో నగర పోలీస్ శాఖ అధికారులు, దేవస్థానం సిబ్బంది, వైదిక సిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడారు.హైదరాబాద్ వంటి ప్రాంతాల నుండి కొన్ని గంటల్లోనే విజయవాడ చేరుకుని కుమ్మరి పాలెం సెంటర్ నుండి దేవస్థానం పైకి చేరుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని భక్తులు పేర్కొన్న విషయాలుపై ప్రత్యామ్నాయ దారులు గురించి, టోల్ గేట్ మార్పు చేయుట గురించి చర్చించారు.మునిసిపల్ ఆఫీస్ వద్ద హోల్డింగ్ ఏరియా అభివృద్ధి, కనకదుర్గ నగర్, దుర్గాఘాట్ లో ఇన్ఫర్మేషన్ సెంటర్స్ ఏర్పాటు, భక్తుల సౌకర్యార్థం పాలనా వికేంద్రీకరణ క్రింద కొండ దిగువునే పలు సౌకర్యాల ఏర్పాటు గురించి పోలీస్ అధికారులకు ఈవో వివరించారు.కొండ దిగువున దేవస్థాన ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయ సంస్కృతి ప్రతిభింభిచేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పోలీస్ అధికారులు జి. రామకృష్ణ, దుర్గారావు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ కోటేశ్వరరావు, రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.


# మెరుగైన వైద్యం కోసం నిరంతరం అందుబాటులో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం

**ఎన్డీఏ కార్యాలయంలో ఎల్.ఓ.సీ అందజేసిన ఎన్టీఆర్ జిల్లా బిజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 43 వ డివిజన్ ఏకలవ్య నగర్ కు కు చెందిన బీ కుమారి (47) గర్భాశయ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది.తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేయగా రూ 4లక్షల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితురాలి తనయుడు ప్రదీప్ కు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందించారు. త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..కూటమి నేతలు సయ్యద్ రఫీ, కొనికి కొండయ్య , బొల్లేపల్లి కోటేశ్వరరావు, బెవర మురళి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వీధిలో ఆక్రమణలు నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్



**విజయవాడ పశ్చిమ జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అత్యధిక వ్యాపార కూడలైన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో ఏ వీధి చూసినా వినియోగదారుల కంటే ఆక్రమణ దారులే ఎక్కువగా కనిపించే తీరులో చిరు వ్యాపారులు రోడ్డుపై వ్యాపార సరంజామా పర్చడం పరిపాటై వినియోగదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విషయం గ్రహించిన విజయవాడ సిటీ ఎన్టీఆర్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సూచన ప్రకారం ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమా ర్ ఉత్తర్వుల మేరకు, వన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్ర రావు ఆదేశాల ప్రకారం, వన్ ట్రాఫిక్ సిఐ ఉమామహేశ్వర రావు, ఎస్ఐ శ్రీధర్ వారి సిబ్బందితో విజయవాడ వన్ టౌన్ ప్రాంతంలోని ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా బ్రాహ్మణ స్ట్రీట్ నుండి కాలేశ్వర మార్కెట్ వరకు గల రద్దీగా ఉండే శివాలయం వీధిలో రోడ్డుకి ఇరువైపులా పాద చారులకు ఇబ్బంది కలిగిస్తూ రోడ్డు ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వివిధ రకాల వ్యాపార వస్తువులు లను తొలగించారు. వ్యాపారం నిర్వహిస్తున్న యజమానులకు రోడ్డును ఆక్రమించరాదని ,పాదచారులకు ఇబ్బంది కలిగించరాదని అలా ఇబ్బంది కలిగించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో కానిస్టేబుల్స్ రామ్ నాయక్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

**అస్సలు మూలాన్ని నివారించండి**

**వ్యాపారుల కక్కుర్తి కి కళ్లెం వేయండి** పాతబస్తీలో ముక్యంగా అధికారికంగా వ్యాపారాలు సాగించే షాపులు యజమానులు కక్కుర్తి కి పోలీసులు కళ్ళెం వేయాల్సిన విషయం పక్కన పెట్టేసారనిపిస్తోంది. ప్రతి షాపులు ముందు మెట్లు కూడా అద్దెకు ఇస్తున్న వ్యాపారులు వల్లే చిరు వ్యాపారులు రోడ్డుపై తమ తమ వ్యాపార వస్తువులు పరుస్తున్నారు.అస్సలు వ్యాపారులే తమ షాపులు ముందు తట్టా బట్టా బెట్టొద్దని గట్టిగా ఎందుకు చెప్పలేక పోతున్నారో ట్రాఫిక్ పోలీసులు గ్రహించండని స్థానికులు సలహా ఇస్తున్నారు.

# ప్రజల ప్రాణాలు కాపాడడానికి అన్ని మార్గాల్లో తగిన జాగ్రత్తల దారి పట్టిన పోలీసులు

- వాహనాలు చోదకుల ప్రాణ రక్షణ కు హెల్మెట్
- మోతాదు మించిన తాగుబోతుల మత్తు వదిలించడానికి జరిమానాలు
- రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నియంత్రణలో బాగంగా "స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో" బాట పట్టిన పోలీసులు








(యేమి నేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ జూలై 12 :**(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడలో ట్రాఫిక్ పోలీసులు, శాంతిభద్రతల విభాగం పోలీసులు ప్రజల ప్రాణాలు కాపాడడానికి ఎన్ని మార్గాలు ఉన్నాయో అన్ని రకాలుగా తమ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో హైకోర్టు న్యాయమూర్తి తో మొట్టికాయలు వేయించుకున్న పోలీసులు నేడు అదే హైకోర్టు న్యాయమూర్తి తో ప్రసంశలు పొందే బాటలు పట్టి విజయవాడ పోలీసులు శభాష్ అనిపించుకొన్నారు.వాహనాల చోదకులకు హెల్మెట్ వాడకం అలవాటు చేయడానికి ఎన్నో అవమానాలు, ప్రజల్లో ఛీత్కారాలు, ముఖాముఖి వాగ్వివాదాలు, ఎంతో ఓర్పుతో భరించారు. ట్రాఫిక్ నిబంధనలు అలవాటు చేయడానికి పోలీసులు పడ్డ కష్టానికి హైకోర్టు మెచ్చుకోలు మనోగాయాలకు మందు పూతలా పనిచేస్తుందని చెప్పొచ్చు.రాంగ్ రూటు, మోతాదు మించిన మద్యపానం,వాహనాలు సీ బుక్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఇలా అన్ని రకాలుగా ట్రాఫిక్ పోలీసులు, శాంతిభద్రతల విభాగం పోలీసులు రేయింబవళ్లు నిర్విరామంగా పాటు పడుతూనే వున్నారు. ఇప్పుడు వారి దృష్టి నిద్రమత్తులో జరిగే రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై పడింది.రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు అదికారులు వారి వారి సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి, తెల్లవారుజాము 2.00 గంటల నుండి 5. గంటల వ్యవధిలో) తిరువూరు హైవే సమీపంలో, జి. కొండూరు హైవే సమీపం లలో, భవానిపురం గొల్లపూడి హైవేల వద్ద పోలీసు అధికారులు స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించారు.రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించు వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున అనగా 2 గంటల నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి జారుకోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు మరియు ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రైవర్ లకు స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమంతో నిద్రమత్తు వదిలిస్తున్నారు. అందువలన చాల వరకు రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునే ఆలోచనలు అమలు చేస్తున్న పోలీసులకు ఇళ్లల్లో తమ తమ భర్తలు ఎలాంటి ప్రమాదాల్లో చిక్కుకోకుండా ఇళ్లకు చేరుకున్న డ్రైవర్, క్లినర్స్ భార్యాబిడ్డలు నిండు నూరేళ్లు చల్లంగా ఉండాలయ్య అంటూ దీవించేలా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్న పోలీసు కమిషనర్ , పోలీసు సిబ్బందిని అభినందించాల్సిందే....

## అనుమంచిపల్లి గంగమ్మ తల్లి గుడికి దాతలు విరాళం



**జగ్గయ్యపేట జులై 12 (వార్తప్రభ)** మండలం అనుమంచిపల్లి గ్రామంలో వైయస్సార్ ప్రభుత్వంలో అందించిన టిటిడి నిధులతో నిర్మించిన గంగమ్మ తల్లి గుడికి దాతల సహాయంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు గారు రూ. 25000 మరియు గ్రామ నాయకులు సహాయం తోటి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సమక్షంలో కమిటీ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పానుగంటి బ్రహ్మానాయుడు, మండల ఎస్సీ సెల్ పాతకోటి ఉదయభాను, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి మాజీ సర్పంచ్ యానాల గోపి, చల్లా నరేంద్ర యాదవ్, బొల్లిగొర్ల చంద్రయ్య, సీతయ్య, కంపసటి ఆదినారాయణ, కంప సాటి వెంకటేశ్వర్లు, నిమ్మకాయల వెంకటేశ్వర్లు, పసుపులేటి సాంబశివరావు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చదువే శక్తి... ఆలోచనే ఆయుధం

### కృష్ణా విసి ప్రొఫెసర్ కె.రాంజీ
### వేడుకగా కెబిఎన్ గ్రాడ్యుయేషన్ డే




**విజయవాడ పశ్చిమ, జూన్ 12:**(వార్తా ప్రభ ప్రతినిధి)యువతరంలో ఉత్సాహం, చైతన్యం, ఆత్మవిశ్వాసం, ప్రపంచాన్ని మార్చగల శక్తి కలిగి ఉన్నాయని, వారి ఆలోచనల ఆయుధాలతో విజయాన్ని తేలికగా సాధించగలరని కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రాంజీ అన్నారు. కె.బి.ఎన్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే, ప్లేస్ మెంట్ డే శనివారం వేడుకగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాంజీ మాట్లాడుతూ చదువుని మించిన శక్తి ప్రపంచంలో లేదన్నారు. ప్రయత్నించడం మానుకోవటమే నిజమైన అపజయం అని, పరాజయాలను సాకుగా చూపించి నిస్తేజంగా మారటం తగదని విద్యార్థులకు సూచించారు. యువత సాంకేతికత, కమ్యూనికేషన్, సృజనాత్మకతలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో యువత చేతుల్లోనే భవిష్యత్తు ఉందని, వారి ఆలోచనలు, కార్యాచరణలు దేశ దిశను మార్చగలవన్నారు. అధునాత సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యను అందించటం కోసం కెబిఎన్ కళాశాల చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ నైతిక విలువలు, సంస్కారం, దేశభక్తి మాత్రమే చదువుకు పరిపూర్ణత్వం తీసుకువస్తాయన్నారు. కెరీర్ పరంగా అడ్డంకులు తప్పనిసరిగా వస్తాయని, చక్కటి ఆలోచనతో వాటిని పరిష్కరించుకోవటమే విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడతూ డిగ్రీ స్థాయిలో 17 కోర్సుల్లో 579 పట్టాలు, ప్లేస్ మెంట్ పరంగా 389 మంది డిగ్రీ విద్యార్థులకు, 124 మంది పి.జి విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉన్నత విద్య, లక్ష్యసాధన మీద దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కెరీర్ పరంగా విద్యార్థులకు తగిన సూచనలు చెయ్యటానికి కాలేజీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, డాక్టర్ కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాపులను బీసీలుగా గుర్తించాలని కోరుతూ సానా ప్రసాద్ 858 కిలోమీటర్ల పాదయాత్ర

### భవానిపురంలో సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ను కలిసి మద్దతు కోరిన ప్రసాద్



**విజయవాడ పశ్చిమ, జూలై 12:** (వార్తా ప్రభ ప్రతినిధి)కాపులను బీసీలుగా గుర్తించాలని కోరుతూ చిత్తూరు నుంచి రాజధాని అమరావతి వరకు పాదయాత్ర చేస్తూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సానా ప్రసాద్ శనివారం భవానిపురంలో ప్రముఖ రాజకీయ నాయకులు శ్రీనివాస్ కుమార్ ను కలిసి కాపు రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సానా ప్రసాద్ మాట్లాడుతూ గతంలో 1910లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో మాంటెక్ చైన్స్ వర్ద్ రిపోర్టు ప్రకారం బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాల వారిని బీసీలుగా గుర్తించగా 1956 వరకు బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యాయని చెప్పారు. అయితే రాష్ట్రంలో అగ్రవర్ణాల వారి కుట్రలతో 1956 లో ఆగిపోయిన రిజర్వేషన్లను 1961లో నాటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పునరుద్ధరించారని అన్నారు. కాగా 1962లో ఏర్పడిన ప్రభుత్వం మళ్లీ రిజర్వేషన్ నిలిపివేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అనేక రకాలుగా కాపు తెలగ బలిజ ఒంటరి కులాలను బీసీల్లో చేర్చాలని ఉద్యమాలు జరిగాయని, 1994లో నాటి ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 30 ఇచ్చినా అది అమలకు నోచుకోకపోవడం దారుణమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం వివిధ రూపాల్లో కాపులు ఆందోళన చేస్తూనే ఉన్నారని చెప్పారుకావున కాపులను బీసీల్లో చేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు విజ్ఞప్తి చేస్తూ తాను ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. దాదాపు 858 కిలోమీటర్లు మేర తాను చేసిన ఈ పాదయాత్రలో పలువురు కాపు సంఘాల నాయకులను, ప్రముఖులను కలిసి వారి మద్దతును కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ కాపు తెలగ బలిజ ఒంటరి కులాలు వారు అత్యధికంగా పేద వర్గాలు గానే ఉన్నారని, వారిని వెంటనే బీసీ లుగా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లం పూర్ణ రెడ్డిపల్లి సురేష్ పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

## కోర్ట్ మరియు సబ్ జైలు ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**జగ్గయ్యపేట జులై 12 (వార్తప్రభ)**కృష్ణా జిల్లాలోనీ కోర్టుల పనితీరు మరియు సబ్ జైళ్ల నిర్వహణ తనిఖీ లలో భాగంగా శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి జగ్గయ్యపేట కోర్ట్ ప్రాంగణం మరియు సబ్ జైలు ను సందర్శించారు.సంబంధిత సిబ్బంది నుండి వివరాలు సేకరించారు.జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు మంజూరు దశలో వున్న సబ్ కోర్ట్ దస్త్రంపై త్వరితగతిన నివేదికను హైకోర్టు వారికి అందజేయవలసినదిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కేవీ రామకృష్ణయ్య, నందిగామ న్యాయమూర్తి షేక్ రియాజ్, జగ్గయ్యపేట కోర్ట్ సిబ్బంది.జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ వెల్ఫేర్ వింగ్ పర్యవేక్షకుడు గండికోట శ్రావణ్ కుమార్, న్యాయవాదులు దాసరి నాగేశ్వరావు, దామల సంతోష్, కారుపాటి వీరాస్వామి,డి రత్నబాబు, మన్నెం మురళి తదితరులు పాల్గొన్నారు.

## మదర్ సర్వీస్ సొసైటీ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం,.

### - 150 మందికి వైద్య సేవలు.





**రెడ్డిగూడెం జూలై 12 :**(వార్తా ప్రభ ప్రతినిధి) అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ డాక్టర్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో విజయవాడలో నగరంలో ప్రసిద్ధి చెందిన ఒమేగా అను హాస్పటల్స్ వారి సహకారంతో ఉచితంగా వైద్య శిబిరం శనివారం రెడ్డిగూడెం లో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. ముందుగా ఈ వైద్య శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని, అనాథలకు అభాగ్యులకు సేవ చేయడం గొప్ప అత్యంత అభినందనీయమని ఆయన ప్రశంసించారు. గ్రామీణ ప్రజలు ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ నిరాశ్రయులకు, పేదవారికి, అన్నదానం, వస్త్ర దానం, ఉచిత వైద్య శిబిరాలు ద్వారా చేస్తున్న సేవ కార్యక్రమాలు మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న మాటను నిజం చేస్తు చూపిస్తున్న విరి సేవలు మరువలేనివి అన్నారు. నిరంతరము సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలకు ఇలాంటి ఉచిత క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఒమేగా అను హాస్పటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తమవంతు సహకారం మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కి ఎల్లప్పుడూ ఉంటుందని మంచి కార్యక్రమాలకి తోడుగా ఉంటామని అన్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ నిరుపేదలకు,నిరాశ్రయులకు సేవ చేయటం అదృష్టం అని తమ సేవా సంస్థ నిర్వహించే సేవ కార్యక్రమాలను వివరించారు. ఈ శిబిరంలో 150 మంది మందికి గుండె, కిడ్నీ, షుగరు, బిపి, టుడి ఏకో, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్ దీర్ఘకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ చింతిరాల అశోక్ కుమార్ మల్లాది వంశీ, పిఎసిఎస్ రెడ్డిగూడెం అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి, తెదేపా రెడ్డిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు చాట్ల చందా, తెలుగు యువత ఎన్టీఆర్ జిల్లా నాయకులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్‌గా బొప్పన లక్ష్మి నరసింహారావు.



**ముదినేపల్లి జూలై 12 (వార్తా ప్రభ)**ముదినేపల్లి మండలం, పెద్దపాలపర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (బ్యాంకు) చైర్మన్‌గా బొప్పన లక్ష్మి నరసింహారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. గ్రామీణాభివృద్ధికి కట్టుబడిన నాయకుడిగా నరసింహారావు ప్రత్యేక గుర్తింపు పొందారు. గతంలో నీటి వినియోగదారుల సంఘం (వాటర్ యూజర్స్ అసోసియేషన్) అధ్యక్షుడిగా కూడా సేవలు అందించారు.ఆ హోదాలో ఆయన సాగునీటి సద్వినియోగానికి విశేష కృషిచేశారు.రాజకీయ కుటుంబానికి చెందిన బొప్పన తండ్రి బసవేశ్వరరావు కూడా ఈ సొసైటీ చైర్మన్ గా పనిచేశారు.వీరి తాత శోభనాద్రి మూడు దశాబ్దాలకు పైగా గ్రామ సర్పంచ్ గా విశేష సేవలు అందించారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ,వ్యవసాయదారులకు సకాలంలో రుణసహాయం అందించడమే తన ప్రాథమిక లక్ష్యం అన్నారు.పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముదినేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గన్నమనేని వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. సొసైటీ డైరెక్టర్ లుగా నియమితులైన పల్లపోతు ప్రసాద్,అడుసుమిల్లి కుశ కుమార్,సీనియర్ నేతలు చిన్నబ్బాయి, మండల యువనేత ఆదిత్య, రాఘవాపురం తెలుగుదేశం నేత ముప్పన ప్రసాద్, కోడూరు దేశం నాయకులు శివాజీ, గ్రామ సర్పంచ్ రాకేష్, పంచాయితీ సభ్యులు నిరంజనరావు, శ్రీనివాస్, దేశం నేతలు ఈదర రాఘవేంద్ర రావు, వేములపల్లి వెంకట నారాయణ (నాని) , చల్లగుళ్ల వెంకటేశ్వర రావు (బుజ్జి) , బీఎల్ నరసింహారావు, సొసైటీ సభ్యులు, బ్యాంకు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాగిత నరసింహారావుకు నివాళు లర్పించిన కొడాలి వినోద్.



**ముదినేపల్లి జూలై 12 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం, ముదినేపల్లి కి చెందిన కాగిత నరసింహారావు ఈరోజు అకస్మాత్తుగా మరణించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ కొడాలి వినోద్ వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## చింతలాయ పల్లి గ్రామంలో పోలీసుల రాత్రి బస,పల్లె నిద్ర

**నంద్యాల, జూలై 12 (వార్తా ప్రభ)** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస , పల్లె నిద్ర ,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొలిమిగుండ్ల మండలం చింతలాయ పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కొలిమిగుండ్ల ఎస్సై గోపాల్ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు. ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, బాలబాలికల పై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు,

## సిపిఐ జిల్లా మహాసభల ర్యాలీలో వేలాదిగా పాల్గొనాలి



**జగ్గయ్యపేట జులై 12 (వార్తప్రభ)**భారత కమ్యూనిస్టు పార్టీ ( సి పి ఐ )కి ఎంతో ఘన చరిత్ర కలిగిన జగ్గయ్యపేటలో ఆగస్టు నెల 1,2 తేదీలలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఆర్టీసీ డిపో రోడ్డు లోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభల వివరాలను ఆయన వెల్లడించారు. ఆగస్టు ఒకటో తేదీన ఉదయం 10 గంటలకు డిపో సెంటర్లో ఉన్న పిల్లలమర్రి భవన్ నుండి బలుసుపాడు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అదే సెంటర్లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు.2వ తేదీ ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన కోరారు. ఒకటవ తేదీన జరిగే ప్రదర్శనలో వేలాదిమంది కార్మికులు కర్షకులు, రైతులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఎన్టీఆర్ జిల్లాలో పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందిన జగ్గయ్యపేటను పారిశ్రామిక కారిడార్ గా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జగ్గయ్యపేట ప్రాంతంలో కార్మిక సంఘాలను స్థాపించి కార్మికుల పక్షం గా ఎన్నో పోరాటాలను చేసిన మాజీ శాసనసభ్యులు పిల్లల మర్రి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. జగ్గయ్యపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, డంపింగ్ యార్డ్ తరలింపు, నియోజకవర్గంలోని మున్నేటి పై ఏర్పాటు చేసిన పోలంపల్లి ప్రాజెక్టు తో పాటు లింగాల వద్ద ఉన్న బ్రిడ్జి,కే.అగ్రహారం వద్ద పాలేటి పై ఉన్న బ్రిడ్జి శిధిలావస్థకు చేరినందున నూతనంగా బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలపై కూడా ఈ మహాసభలలో చర్చించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ద్వితీయ మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,సహాయ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, మండల సహాయ కార్యదర్సులు భోగ్యం నాగులు,షేక్ కరీం,నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ బీరువాలో 30 షర్టులు ఒకే రంగులో!




సూపర్ స్టార్ మహేష్ స్టైలింగ్ కారణం భార్య నమ్రత. నమ్రతతో ప్రేమ...అటుపై వివాహం తర్వాత మహేష్ కు సంబంధించిన అన్ని పనులు తానే చూసుకుంటున్నారు. మహేష్ లో స్టైలింగ్ కి కారణం కూడా నమ్ర తనే. మహేష్ కి కావాల్సిన షాపింగ్ అంతా కూడా నమ్రతనే చేస్తారు. ఆమె అభిరుచి మేరకు మహేష్ కూడా నడుచుకుంటాడు. అలా ఇష్టాల విషయంలో ఇద్దరికీ బాగా సింక్ అయింది. ముఖ్యంగా మహేష్ ధరించే బట్టలన్నింటిని కూడా నమ్రత ముంబైలోనూ..విదేశాల్లో షాపింగ్ చేసి తీసుకుంటారు.అయితే మహేష్ ధరించే షర్ట్ లు ఎక్కువగా నేవీ బ్లూలో ఉంటాయి. అలాగే బ్రౌన్ కలర్ ప్యాంట్లు ధరి స్తుంటారు. సినిమా ఈవెంట్లకు ఎక్కువగా ఇలాంటి క్యాజువల్స్ లోనే కనిపిస్తారు. రిలీకు ముందు జరిగే ఈవెంట్ కు వాటిని ఓ సెంటిమెంట్ గాను భావిస్తుంటారు మహేష్. మరి మహేష్ బీరువాలో ఎన్ని బ్లూ కలర్ షర్ట్ లు ఉన్నాయో తెలిస్తే? మాత్రం షాక్ అవ్వాల్సిందే. పది పదిహేను షర్టులు కాదు ఏకంగా 25-30 మధ్యలో ఒకే రంగు షర్టులు ఉంటాయని మహేష్ తెలిపారు.నేవీ బ్లూ అంటే ఇష్టం కారణంగానే షాపింగ్ చేసినప్పుడు వాటిని తీసుకోవాలనిపిస్తుం దన్నారు. సైకలా జికల్ గా బ్లూ వైపు లుక్ వెళ్లిపోతుందన్నారు. ఆ రంగు షర్టులు ఎన్ని తోడిగినా ఎంత మాత్రం బోర్ కొట్ట దన్నారు. అంటే మహేష్ చిన్నప్పటి నుంచి ఇష్టపడే రంగు కూడా ఇదే. అందుకే ఆ రంగుకి అంతగా కనెక్ట్ అయ్యారు. సినిమాల్లో మాత్రం కాస్ట్యూమ్స్ విషయంలో ఎలాంటి నిబంధనలుండవ్. డిజైనర్ ఇచ్చిన దుస్తుల్నే ధరిస్తుంటారు.కొంత మంది హీరోలు కాస్ట్యూమ్స్ విషయంలో డిజైనర్ తో ఇన్వాల్వ్ అవుతుంటారు. కానీ మహేష్ ఆ విష యంలో కల్పించుకోరు. దర్శక, డిజైనర్ ల సూచన మేరకు వాళ్లు ఎలాంటి ఇచ్చినా ధరిస్తుంటారు. ప్రస్తుతం మహేష్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తొలి పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ లో షూటింగ్ జరుగుతుంది. ఈ షెడ్యూల్ అనంతరం కెన్యాలో చిత్రీకరణ ఉంటుంది.

# స్టార్ డైరెక్టర్ తో భారీ బయోపిక్‌కు రంగం సిద్ధం




ప్రస్తుతం ఇండియన్ సినీ ఇండస్ట్రీలో హిస్టారికల్ సినిమాస్, బయోపిక్‌లపై మంచి క్రేజ్ ఉంది. అందులో భాగంగానే నిర్మాతలు మంచి కథలను ఎంచుకుని వాటిని సినిమాలుగా తీసి ఆడియన్స్ ను మెప్పించి క్యాష్ చేసుకుంటున్నారు. ఇప్పుడు ఇండియన్ సినిమాలో మరో బయోపిక్ రాబోతున్నట్టు తెలుస్తోంది. ఆ బయోపిక్ మరెవరిదో కాదు, విజయ నగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలుది.ప్రస్తుతం శ్రీ కృష్ణదేవరాయల చరిత్ర ఆధారంగా ఓ భారీ పాన్ ఇండియా సినిమా రాబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటించనున్నారని అంటున్నారు. ఈ సినిమాకు లగాన్, స్వదేశ్, జోధా అక్బర్ లాంటి క్లాసిక్ సినిమాలను తెరకెక్కించిన బాలీవుడ్ డైరెక్టర్ అశుతోష్ గోవారికర్ దర్శకత్వం వహించనున్నారని టాక్ వినిపిస్తోంది.ఈ సినిమాను ప్రముఖ టాలీవుడ్ నిర్మాత విష్ణు వర్ధన్ ఇందూరి భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారట. ఇప్పటికే విష్ణు వర్ధన్ గతంలో ఎన్టీఆర్ బయోపిక్, జయలలిత బయోపిక్, కపిల్ దేవ్ బయోపిక్ ను భారీ బడ్జెట్ తో నిర్మించి మంచి అభిరుచి ఉన్న నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా శ్రీ కృష్ణదేవరాయల బయోపిక్ ను నిర్మించి, అందరికీ ఆయన గొప్పదనాన్ని తెలియచేయాలని పూనుకున్నారని తెలుస్తోంది.కాగా అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలో వచ్చిన మొహంజోదారో, పానిపట్ సినిమాలు పీరియాడికల్ డ్రామాలుగానే తెరకెక్కి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ను అందుకున్నాయి. ఇప్పుడు ఆయన శ్రీ కృష్ణదేవరాయల బయోపిక్ ను తీయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై అందరూ ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమాలో రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటించనుండగా ఇండియన్ సినిమాలోని పలువురు నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారని తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యే ఛాన్సుంది. కాగా రిషబ్ శెట్టి ప్రస్తుతం కాంతార సీక్వెల్ తో పాటూ జై హనుమాన్ లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

# పూజా హెగ్డే వర్సెస్ కియరా అద్వాని..?



తెర మీద గ్లామర్ షో చేసే అందాల భామలు తమకు వచ్చిన ఈ ఛాన్స్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని ఫిక్స్ అవుతారు. ఆల్రెడీ తమకున్న ఒక గ్లామర్ ఇమేజ్ ని మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తారు. ఈ క్రమంలో వారు చేసే సినిమాల్లో స్పెషల్ గా కనిపించాలని.. గ్లామర్ తో అదరగొట్టాలని చూస్తారు. ఐతే లేటెస్ట్ గా ఇద్దరు అందాల భామలు ఒకేసారి తమ గ్లామర్ తో మెప్పించాలని చూస్తున్నారు. ఒకేరోజు రిలీజ్ అవుతున్న రెండు సినిమాల్లో ఇద్దరు భామల స్కిన్ షో హంగామా స్పెషల్ డిస్కషన్ గా మారింది.ఆగష్టు 14న వెండితెర మీదకు రెండు భారీ సినిమాలు వస్తున్నాయి. అందులో ఒకటి సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కూలీ కాగా మరొకటి ఎన్టీఆర్, హృతిక్ రోషన్ చేస్తున్న వార్ 2. ఈ రెండు సినిమాలు దేనికదే ప్రత్యేకం అనిపించేలా ఉన్నాయి. వార్ 2 లో కియరా అద్వాని హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ చూస్తే కియరా బికిని షో నెక్ట్స్ లెవెల్ అనిపించేసింది.వార్ 2 లో కియరా గ్లామర్ షో ఆడియన్స్ కి నిద్రపోనివ్వదు అనిపించేలా ఉంది. మరోపక్క రజినీకాంత్ కూలీ సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే గ్లామర్ షో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచేలా ఉంది. కూలీ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేసింది. మూవీలో శృతి హాసన్ హీరోయిన్ కాగా కూలీ ప్రమోషన్స్ మాత్రం పూజా హెగ్డే సాంగ్ తో మొదలు పెట్టారు. మోనికా అంటూ వచ్చిన ఈ సాంగ్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది.మోనికా సాంగ్ లో పూజా హెగ్డే రెడ్ అవ్ట్ ఫిట్ లో అందాల రచ్చ చేస్తుంది. సో కూలీలో పూజా హెగ్డే, వార్ 2 లో కియరా అద్వాని ఇద్దరు కూడా గ్లామర్ షోతో ఆడియన్స్ కి మంచి స్టఫ్ ఇచ్చేలా ఉన్నారు. పూజా హెగ్డేకి ఆల్రెడీ సౌత్ లో బీభత్సమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమ్మడు థై షో చేసిన సినిమా మాక్సిమం వర్క్ అవుట్ అయ్యింది. సో తప్పకుండా పూజా బేబ్ కి కూలీ కలిసి వచ్చేలా ఉంది.ఇక వార్ 2 కోసం కియరా కూడా అదరగొట్టేసిందని టాక్. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీతో ఉంది సినిమా ప్రమోషన్స్ కి రాలేదు కానీ సినిమాలో కియదా గ్లామర్ షోతో ఆడియన్స్ ని మెప్పించేలా ఉంది. ఈ ఇద్దరు చేసిన స్కిన్ షోతో సినిమాకు ఎంతో కొంత మైలేజ్ వచ్చేలా చేస్తారని చెప్పొచ్చు.

# సూపర్ స్వచ్ఛత లీగ్ లో విజయవాడ

**ఇది కేవలం ప్రజలు పారిశుధ్యకామిక్ కార్మికులు సిబ్బంది వల్లే సాధ్యమైంది - మేయర్, రాయన భాగ్యలక్ష్మి**

**ఈ పురస్కారం కేవలం విజయవాడకే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్టానికే చెందుతుంది- కమిషనర్, ధ్యానచంద్ర హెచ్ యం**



**విజయవాడ పశ్చిమ జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో సూపర్ స్వచ్ఛత లీగ్ లో విజయవాడ నగర పాలక సంస్థ ఎంపికైందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి , కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మాట్లాడుతూ జూలై 17, 2025న భారతదేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరగబోవు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం 2024లో ప్రెసిడెంట్ ద్రౌపతి ముర్ము చేతుల్లో మీదుగా అవార్డును అందుకోబోతున్నట్లు తెలిపారు. అందుకు ముఖ్య కారకులైన, ప్రజలు పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర కమీషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా మొట్టమొదటిసారిగా సూపర్ స్వచ్ఛతా లీగ్ ప్రవేశపెట్టిన



సంవత్సరంలోనే లీగ్ లో విజయవాడ నగరం ఎంపికవటం గర్వకారణం అని, ఇండోర్, నవి ముంబై, సూరత్ నగరాల జాబితాలో విజయవాడ నగరం కూడా చేరినందుకు తమకెంతో గర్వంగా ఉందని. ఈ అవార్డు నగర ప్రజలు, పారిశుధ్య కార్మికులు స్వచ్ఛ సర్వేక్షన్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిదని తెలిపారు. 2024 విజయవాడ లో తీవ్రమైన విపత్తు బుడమేరు వరదలు సంభవించినప్పటికీ గత సంవత్సరాలు కంటే ఎక్కువగా అత్యుత్తమ స్థానాల్లో ఉన్న నగరాలతో పాటు స్వచ్ఛ సర్వేక్షన్ లో విజయవాడ స్థానం దక్కించుకోవడం గొప్ప విషయమని అన్నారు. విపత్తు సమయంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ పొంగూరు నారాయణ, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్, డిఎంఎ పి. సంపత్ కుమార్, ఎండి స్వచ్ఛ ఆంధ్ర వి.అనిల్ కుమార్ రెడ్డి, సహకారంతో విజయవాడ నగరం పదివేల పారిశుధ్య కార్మికులతో, 200 మందికి పైగా అధికారులతో, 32 కు పైగా ఐఏఎస్ లతో వరదల వల్ల వచ్చిన వ్యర్థాలకు, వ్యర్థ నిర్వహణ చేయటం వల్ల విజయవాడ త్వరితగతిన కోలుకోవడమే కాకుండా జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారాన్ని అందుకోబోతుందని తెలిపారు. ఈ పురస్కారం కేవలం విజయవాడ నగరానిదే కాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటిది అని అన్నారు.

# గోదావరికి వరద పోటు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలి**

**పరవళ్లు తొక్కుతున్న గోదావరి - ధవళేశ్వరం దగ్గర 175 గేట్ల నుంచి 6 లక్షల క్యూసెక్కులు వరద సముద్రంలోకి విడుదల**

**రాజమండ్రి, జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎగువ నుంచి వస్తున్న వరదతో గోదావరి పరవళ్లు తొక్కుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10 అడుగులకు చేరుకుంది. 6 లక్షల క్యూసెక్కులు ఉన్న వరద ప్రవాహం ఆదివారం ఉదయానికి తొమ్మిది నుంచి పది లక్షల క్యూసెక్కుల వరకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 175 గేట్ల నుంచి వచ్చిననీరు వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. కోనసీమ లంక గ్రామాల ప్రజలు పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. గౌతమి గోదావరికి వరద ప్రవాహం పెరగడంతో ముక్తేశ్వరం కోటిపల్లి మధ్య మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. బంటు ప్రయాణాన్ని శుక్రవారం నిలిపివేశారు. వశిష్ట, వైనతేయ, గౌతమి నదీపాయల తీరం వెంబడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనసీమ జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.పి. గన్నవరం మండలం గంటి పెద్దపూడి వద్ద గోదావరి మధ్యలో ఉన్న ఊడిమూడిలంక, అరిగెలవారి పేట, బూర్గులంక, జి.పెదపూడిలంక గ్రామాల ప్రజలు పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. గౌతమి గోదావరి వరద ప్రవాహం పెరగడంతో ముక్తేశ్వరం కోటిపల్లి మధ్య మట్టి రహదారి కొట్టుకుపోవడంతో బంటు ప్రయాణం శుక్రవారం నిలిపివేశారు. అమలాపురం - ముక్తేశ్వరం వైపు నుంచి కోటిపల్లి ద్రాక్షారామం వైపు గోదావరిలో పంటు పై రాకపోకలు అధికారులు నిలిపి వేశారు. గోదావరిలో వరద పెరుగుతుండటంతో వశిష్ట, వైనతేయ, గౌతమి నదీపాయల తీరం వెంబడి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యంత్రాంగం హెచ్చరిస్తోంది. వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం - 3 గేట్లు ఎత్తి నీటి విడుదల**మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 40.5 అడుగులకు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉద్ధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రెండు రోజుల క్రితం 23 అడుగులు ఉన్న గోదావరి ప్రవాహం నేడు 40.5 అడుగులకు చేరింది. దీంతో స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు వరదనీటిలో మునిగిపోయాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద వరద ఉద్ధృతి కొనసాగుతోంది. సీత వాగు వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ వారి విగ్రహం వరద నీటిలో మునిగిపోయింది. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

# బ్రహ్మంగారిమఠంలో సుపరిపాలనలో తొలి అడుగు

**బ్రహ్మంగారిమఠం జూలై 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మైదుకురు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో టిడిపి మండలాధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ సాంబశివారెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ పూజ శివయ్యలు శనివారం మండలంలోని సోమిరెడ్డి పల్లె గ్రామం తో పాటు , పోలేరమ్మ నగర్ లోని అన్ని కుటుంబాలకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులతో సకాలంలో అందుతున్నాయా లేక పెండింగ్ ఏమైనా ఉన్నాయా అనే విషయాలపై చర్చించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి సమస్యలపై నేరుగా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఒంటరి మహిళలు తమకు పెన్షన్ అందలేదని మరికొందరు అర్హులైన వారు తల్లికి వందనం తమకి జమ కాలేదని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విధంగా పాలన ఉంది అని ప్రజలను అడిగి అడగగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక పరిపాలన చాలా బాగుందని ప్రజలు తమ దృష్టికి తెచ్చినట్లు వారు పేర్కొన్నారు ముఖ్యంగా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి మా సమస్యలను ఏమున్నా తీసుకొని వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయా గ్రామాలలోని ప్రజలు కితాబ్ ఇచ్చినట్లు వారు తెలిపారు అంతేకాకుండా స్థానికంగా ఉన్న సమస్యలు ఏవైనా ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు నిర్మొహమాటంగా మీకున్న సమస్యలు మాకు చెబితే వాటిని మన ప్రియతమ నేత పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి వాటిని తక్షణమే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపా రు. అలాగే పోలేరమ్మ గుడి సమీపంలో ఉన్న మధ్యతరగతి చెందిన ప్రజలు చాలామంది పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని తెలపడంతో వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో సన్నపురి శ్రీనివాసులు రమణయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు. రేకులకుంట పంచాయితీలో:: మండలంలోని రేకులకుంట గ్రామపంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రేకులకుంట సుబ్బారావు మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ భూతప్ప నాయుడు లో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ కొందరికి పడ్డాయి మరికొందరికి పడలేదని తెలపడంతో వారందరికీ కూడా తల్లికి వందనం కింద డబ్బులు పడేలాగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అలాగే ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు పేర్కొన్నారు.

# మంజునాథ్ కు 25వేల ఆర్థిక సహాయం- మంత్రి పార్థసారథి.



**ఆగిరిపల్లి, జూలై 12(వార్తా ప్రభ ):** ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్ల గ్రామానికి చెందిన కోట మంజునాథ్ ఐ.ఐ.టి.గౌహతి నగరంలో సీటు సాధించిన తండ్రి కోట రవి గత వారం మంత్రివర్యులు వారిని సన్మానించి బహుమతి ఇస్తానని చెప్పిన మంత్రి శనివారం మాట నిలబెట్టుకొన్న మంత్రి, మంజునాథ్ తండ్రి తెలుగుదేశం నాయకుడిగా పని చేయగా తల్లి గృహిణి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ప్రభుత్వ ప్రోత్సాహంతో ఐ.ఐ.టీ. లో సీటు సంపాదించానని మంజునాథ్ తెలపగా మంత్రి చిరంజీవిని ఆశీర్వదించి దీవించి ప్రోత్సహించిన కొలుసు పార్థసారధి, గౌహతి నగరంలో చదువుకోసం బాబు భవిషత్ కోసం కుటుంబ సభ్యులకు నావంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి ధైర్యం నింపిన మంత్రి,మంజునాథ్ కుటుంబానికి అవసరం మేరకు నా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ప్రభుత్వం అందించే వివిధ విద్యా పరమైన సంక్షేమ పథకాలు త్వరలో అందేలా చేస్తానన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి,మంజునాథ్ తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతను ఆనందాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చొప్పరమెట్ల తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు పానుగంటి గోపి పాల్గొన్నారు.

# వింత వ్యాధి సోకి మేకల మృతి.



**ఆగిరిపల్లి, జూలై 12(వార్తా ప్రభ ):** ఏలూరు జిల్లా,ఆగిరిపల్లి మండలం పరిధిలో వడ్లమాను గ్రామం లో సాదం స్వామి అనే వ్యక్తి రెండు రోజుల వ్యవధిలో 9 మేకలు మృతి చెందినట్లు, వెటర్నరీ డాక్టర్ సహాయంతో విజయవాడ వెళ్లి మందులు తీసుకువచ్చిన చికిత్స చేసిన ఫలితం లేదని, తెలియజేశారు. సాదం స్వామి నిరుపేద కుటుంబంలో జన్మించి పూరి గుడిసెలో జీవనం సాగిస్తూ, మేకలు పెంపకము చేస్తూ,కుటుంబాన్ని పోషిస్తున్నానని, శుక్రవారం నుండి వింత వ్యాధితో మేకలు మృతి చెందటం చూసి కన్నీరు పెట్టుకునీ,నాకు జీవన ఆధారము మేకలు పెంపకం అని, ఇలాంటి పరిస్థితులు వస్తాయి అనుకోలేదని నా పేదరికనికి శాపంగా మారిన ఈ వింత వ్యాధి నేను పెంచుకునే మూగజీవాలపై వ్యాపించిందని కన్నీరు పెట్టుకున్న కుటుంబ సభ్యులు. ఇంటి వద్ద మేకలు అంతుచిక్కని వ్యాధితో మృతి చెందటంతో పలువురు గ్రామస్తులు వచ్చి మనోధైర్యాన్ని నింపారు. ఎలాగైనా మృతి చెందిన మేకల కాపరికి ఆర్థిక సహాయం చేయాలని, పలువురు నాయకులు మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సహాయం చేయాలని పలువురు కోరారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల సంతృప్తి-ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ జూలై 12(వార్తా ప్రభ )**రాష్ట్ర ప్రజలు గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై సంతృప్తిగా ఉన్నారని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శనివారం సి.బెళగల్ మండలంలోని బూరాన్ దొడ్డి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది కాలంలో నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా నియామకాలు చేపడుతున్నామని, వృద్ధుల, వితంతు, వికలాంగుల పెన్షన్లు పెంచి అవ్వ తాతలకు భరోసనిచ్చామని తెలిపారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేసి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు గోకరమయ్య దర్గా దగ్గరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు తెలిపారు. గ్రామంలో సుంకులమ్మ గుడి నిర్మాణానికి తన వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని మహిళలు ఎమ్మెల్యేను కోరారు. అలాగే గుండ్రేవుల ఎత్తిపోతల పథకం నుంచి సి.బెలగల్ చెరువుకు నీళ్లు అందించి ప్రజల త్రాగునీటి, సాగునీటి అవసరాలు తీర్చాలని రైతులు ఎమ్మెల్యేని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ దార్శనికత కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని, తన అనుభవంతో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తున్నారని, గత ఐదేళ్ల కాలంలో జరగని అభివృద్ధి పనులను సంవత్సర కాలంలో చేసి చూపెడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ,సర్పంచ్ రామాంజనేయులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, శరత్ నాయుడు, వెంకటప్ప నాయుడు, తిప్పన్న, ప్రతాప్ నాయుడు, డిష్ వెంకటేష్, లింగప్ప గారి పెద్ద వెంకటరాముడు, సిల్కం జయన్న, పోలకల్ అమర్నాథ్, భీమన్న, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న బస్సు..ముగ్గురికి గాయాలు

**భీమడోలు, జూలై 12(వార్తా ప్రభ** ముందుగా వెళుతున్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుండి ఢీకొనడంతో బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జయింది. ఈ ఘటన భీమడోలు జాతీయ రహదారిలో గుండుగొలను తిరుమల డైరీ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంటకు చోటుచేసుకుంది. బస్సులో 57 మంది ప్రయాణికులు ఉండగా వారిలో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు.

# ఎన్టీఆర్ కు తక్షణమే భారతరత్న ప్రకటించాలి

● ఎన్టీఆర్ అభిమానులను విస్మరిస్తున్న టిడిపి నేతలు ● అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆగ్రహం







**విజయవాడ,జూలై 12 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కి తక్షణమే ప్రభు త్వం భారతరత్న ప్రకటించాలని అఖిల భారత ఎన్. టి.ఆర్. అభిమాన సంఘం, ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేసింది. విజయవాడ మహానాడు రోడ్డు లోని కార్యాలయంలో అఖిల భారత ఎన్.టి.ఆర్. అబి ,మాన సంఘం ఉపాధ్యక్షులు వడ్డేల్లి సాంబశివరావు అధ్యక్షతన అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం, ఆంధ్రప్రదేశ్ సమావేశం మన్నె సోమేశ్వర్ రావు నేతృత్వంలో శనివారం ఉదయం అభిమా నుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం లోని శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు గల ఉమ్మడి 13 జిల్లాల కు చెందిన అభిమానులు పలువురు హాజరయ్యారు. ప్రధానంగా తెలుగు దేశం వ్యవస్థాపకులైన ఎన్.టి. అభిమానులకు పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ తగు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. విజయవాడ విమానాశ్రయానికి ఎన్.టి.రామారావు విమానాశ్రయం గా పేరు పెట్టాలని సమావేశం కోరింది. తెలుగుదేశం పార్టీ మహానాడు ప్రతి ఏడాది మే 28 వ తేదీనే జరపాలని సమావేశం కోరింది. కడపలో జరిగిన మహానాడు లో పార్టీ వ్యవస్థాపకులు, ఎన్.టి.రామారావు కి భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేయకపోవటం శోచనీయమని సమావేశంలో పాల్గొన్న అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినాయకులు పార్టీ వ్యవస్థాపకులైన ఎన్.టి.ఆర్. అభిమానులను విస్మరించడం శోచనీయంమని, 43 సంవత్సరాల నుంచి పార్టీ కోసం సర్వస్వం త్యాగం చేసిన ఎన్.టి. ఆర్.అభిమానులను ఇప్పటికైనా పార్టీ గుర్తించాలని కోరారు. కొత్తగా పార్టీలోకి వచ్చినవారికి తగు ప్రాధాన్యత ఇచ్చి పదవులు ఇస్తున్న పార్టీ అధిష్టానం అభిమానులను మాత్రం పట్టించు కోవటం లేదని అభిమానులు వాపోతున్నారు. అభిమానులు అంటే వేరెవ్వరో కాదనీ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులే ఎన్.టి.ఆర్. అభిమానులు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన అభిమానులను మాత్రం పట్టించుకోవటం లేదని పలువురు అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎన్.టి.ఆర్. అభిమానులు ఎస్ ఎల్ ఎన్.స్వామి, డా.కె.ప్రభాకరరావు, ఏ. సాంబశివరావు, ఏం. వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు లతో పాటు దాదాపు 50 మంది అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు బేకాతర్ చేసిన కె వి ఆర్ పాఠశాల అధికారులు..



**పెనుగంచిప్రోలు, జూలై 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని కెవిఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గత గురువారం నిర్వహించిన పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ కల విక సమావేశం కార్యక్రమాన్ని అధికారులు ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నిర్వహించలేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులుఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసేలా అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించారు. దీనిలో భాగంగా ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, బ్యాగ్ తో పాటు పాఠశాలలో మధ్యాహ్నం నిర్వహించే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో అందజేస్తున్న సన్న బియ్యంతో వంటచేసి విద్యార్థులు, తల్లిదండ్రులు, కార్యక్రమానికి వచ్చిన అతిథులతో కలిసి సహపంతి భోజనం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను బేకాతర్ చేసిన అధికారులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధుల మెప్పు పొందేందుకు బయట కొనుగోలు చేసిన సాంబ మసూర్ బియ్యం తొ తయారుచేసిన వంటను అతిథులకు, విద్యార్థులు, తల్లిదండ్రులకు వడ్డించారు. అంతేకాకుండా ఈ వంటను కూడా పాఠశాల వంట ఏజెన్సీ వారు కాకుండా బయట వ్యక్తులను తీసుకువచ్చి వంటలు తయారు చేయించడం పై విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలలో మా పిల్లలకు పెట్టె భోజనాలే మాకు వడ్డిస్తే రుచి చూసే వాళ్ళం కదా అని వారు వాపోతున్నారు. ప్రభుత్వం పాఠశాలలకు అందజేస్తున్న సన్న బియ్యం బాగాలేక అధికారులు బయట నుంచి బియ్యం కొనుగోలు చేశారా అనే అనుమానాలు కూడా వారు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులను,కానీ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను,కానీ స్థానిక మీడియా ప్రతినిధులను కూడా ఆహ్వానించకపోవడంపై పలువురు తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేకాతలు చేసిన అధికారులపై విద్యాశాఖ ప్రభుత్వ ఆదేశాలు బేకాతర్ చేసినవారి పై ప్రభుత్వం తగ్గు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు...

# ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోనీ వర్క్ షాప్ నిర్వహణ






**హనుమాన్ జంక్షన్,జూలై 12 (వార్తాప్రభ) :** రోజు రోజుకు ఫోటోగ్రఫీ వ్యవస్థ పోటీపడి దిగజారిపోయే పరిస్థితి ఏర్పడిందని హనుమాన్ జంక్షన్ ఫోటోగ్రాఫర్లు & వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లోని లయన్స్ క్లబ్ కళ్యాణ మంటపం లో సోనీ వర్క్ షాప్ నిర్వహించారు. సోనీ కంపెనీ నుండి ఈ వర్క్ షాప్ కు ఫాకల్టీ గా చైతన్య ( సోనీ అర్ ఎస్ ఓ ) వ్యవహరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నేల నుండి రోదసి వరకు ఫోటో గ్రఫి కి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని ఫోటో గ్రాఫర్లలో నైపుణ్యం మరింత పెంపొందించు కునేందుకు ఈ వర్క్ షాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముందుగా ఈ వర్క్ షాప్ ను లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ లయన్ తాడి రంగారావు, హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ & వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చక్రపాణి విజయ్ కుమార్, ట్రజరర్ గంటా శ్రీనివాస్ వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళ్ళేపల్లి నారాయణరావు, అంబళ్ళ వెంకట రంగారావు ,కర్నికోట చిన్ని, నిభానుపూడి వాసు ప్రసాద్ , వల్లభనేని ప్రభాకర్ ,మహేష్, జోజి బాబు, నౌలూరి సతీష్, చాపరాల మురళి, వేల్పూరు రంగబాబు, మల్లి . అమృతరాజ్, దాసరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి ప్రింటర్ అధినేత తోట సత్యన్నారాయణ మూర్తి ఎప్సాన్ ప్రింటర్ ఉచిత సర్వీసింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాకల్టీ సోనీ కళ్యాణ్ ను ఫోటో గ్రాఫర్లు ఘనంగా సన్మానించారు.

# రంగయ్య అప్పారావుపేట కోదండరామ స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీత సాయి



**హనుమాన్ జంక్షన్,జూలై 12 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయాన్ని ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీత ధనియాల గణపతి మణికంఠ నాగ సాయి కుమార్ (గణపతి) దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోనే కాక ఇతర రాష్ట్రాలలో అనేక ప్రముఖ దేవాలయాలు సందర్శించి ఆ దేవాలయాల విశిష్టతను స్థల పురాణాలను ప్రపంచానికి తెలియజేస్తున్నాట్టు చెప్పారు. నేటి సమాజంలోమనిషికి ఆధ్యాత్మిక చింతన తగ్గి వ్యక్తిగత విషయాలు పట్ల మక్కువ చూపిస్తున్న సందర్భంలో సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొం దిస్తూ సంస్కృతి సాంప్రదాయాలు దేవాలయాల పవిత్రతను పరిరక్షించా లని ఉద్దేశంతో దేశంలో ప్రసిద్ధి చెందిన వివిధ దేవాలయాలు సందర్శి ంచి వాటి విశిష్టతను ప్రపంచానికి తెలియజేస్తూ ముందుకు వెళుతున్నానని అన్నారు. ప్రసిద్ధి చెందిన శ్రీశైల దేవస్థానం జంగారెడ్డిగూ డెంలో గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, విజయవాడ కనకదుర్గ ఆలయం జరిగే బ్రహ్మోత్సవాలకు, ఆంధ్ర శబరిమలై గా పిలుచుకునే అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్సవాలకు, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలకు ప్రధాన కెమెరామెన్ గా పనిచేస్తున్నట్లు సాయి తెలిపారు. భారతీయ సనాతన పవిత్రధర్మం పవిత్రతను చాటిచెప్పే మన ఆలయాల విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పేలా నా ఉడుత ప్రయత్నం అన్నారు. సాయి ని ఈ సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు పరుచూరి రామకృష్ణ అంగవస్త్రంతో సత్కరించారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం.. పాల్గొన్న ముఖ్య నేతలు








**మార్కాపురం,జూలై 12 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబు అధ్యక్షతన శనివారం పట్టణంలోని బి, కన్వెన్షన్ హాల్లో జరిగింది ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, నెల్లూరు జిల్లా పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి, ఏపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్, మాజీ ఏం ఎస్ ఎం ఈ సభ్యులు మేడా బద్రీనాథ్,వెన్నా హనుమా రెడ్డి, బత్తుల బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బాల మురళి కృష్ణ, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్,కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోలమారు శ్రీనివాస రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# టెన్షన్ టెన్షన్.. గుడివాడ టెన్షన్

## - గుడివాడలో తీవ్ర ఉద్రిక్తత.. భారీగా మోహరించిన బలగాలు..







**గుడివాడ,జూలై 12 (వార్తాప్రభ) :** గుడివాడలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. టీడీపీ, వైసీపీ పోటాపోటీ ఫ్లెక్సీలతో గుడివాడలో రాజకీయం హీటెక్కింది. కుప్పంలో చంద్రబాబు గెలవరని గతంలో మాజీ మంత్రి కొడాలి నాని చేసిన సవాల్‌ను గుర్తు చేస్తూ టీడీపీ నేతలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు బూట్‌ను కొడాలి నాని పాలిష్ చేస్తున్నట్లుగా నెహ్రూ చౌక్ సెంటర్లో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. కుప్పంలో చంద్రబాబు గెలిస్తే బూట్ పాలిష్ చేసి కాళ్ళ దగ్గర ఉంటానంటూ కొడాలి నాని చేసిన చాలెంజ్ నిలబెట్టుకోవాలంటూ గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటైంది. మరోవైపు గుడివాడ నియోజకవర్గంలో సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా గుడివాడ, లింగవరంలో వైకాపా నేత కొడాలి నానికి చెందిన కె. కన్వెన్షన్లో నియోజవర్గ స్థాయి సమావేశం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ.. అంటూ నిర్వహించారు. అదే సమయంలో సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా నాగవరప్పాడు సెంటర్‌కు చేరుకున్నాయి. ఈ క్రమంలో నాగవరప్పాడు సెంటర్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వైకాపా సమావేశానికి ఆహ్వానం పలుకుతూ నాగవరప్పాడు సెంటర్లో ఆ పార్టీ నేతలు ప్రత్యేక బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఆ సమయంలో తెదేపా నాయకులు.. 'జై తెలుగుదేశం... గుడివాడ గడ్డ రామన్న అడ్డా..' అని నినాదాలు చేస్తూ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. వరుసగా రెండు రోజుల నుంచి పేర్ని నాని చేస్తున్న కామెంట్స్‌కు నిరసనగా నాగవరప్పాడు వంతెన దగ్గర ఏర్పాటుచేసిన వైసీపీ ఫ్లెక్సీని టీడీపీ శ్రేణులు చించివేశారు. అయితే ఫ్లెక్సీని చించకుండా పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. టీడీపీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంపై తెలుగుదేశం శ్రేణులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. కొడాలి నానికి చెందిన కె. కన్వెన్షన్లోకి వెళ్లేందుకు తెదేపా నేతలు ప్రయత్నించారు. వైకాపా సమావేశానికి వెళ్తున్న జడ్పీ చైర్మన్ కారును తెదేపా శ్రేణులు అడ్డుకున్నాయి. విషయం తెలుసుకున్న వైకాపా నేతలు కె. కన్వెన్షన్ నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న డీఎస్పీ ధీరజ్ వినీల్ నేతృత్వంలోని పోలీసులు వారు బయటకు రాకుండా నిలువరించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నాగవరప్పాడు సెంటర్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రధాన ప్రాంతాల్లో పోలీసులు పహారా కాస్తున్నారు.



# కూటమి పాలనకు జనం జేజేలు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## - గుడివాడ లోని 19, 20, 23 24 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే..





**గుడివాడ,జూలై 12 (వార్తాప్రభ) :** ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం అద్వితీయ పాలన అందించి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల మన్ననలు అందుకుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణంలోని 19, 20, 23, 24 వార్డుల్లో ఆత్మీయ పలకరింపుల మధ్య సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కూటమి పాలనలో ప్రజల మంచి కోసం అందించిన సంక్షేమ పథకాలు, నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రచార కరపత్రాలు అందించారు. పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటుగా, సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ప్రజానీకానికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెలన్నదే చంద్రబాబు సంకల్పమన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సీఎం చంద్రబాబు ఒడిఒడిగా అమలు చేస్తున్నారని, వచ్చే ఆగస్టు 15 ఉచిత బస్సు పథకం కూడా ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రానున్న నాలుగేళ్లలో గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేసేలా కృషి చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకులు పంద్రాజు సాంబశివరావు, పోలాసి ఉమా మహేశ్వరరావు, నిమ్మగడ్డ సత్య సాయి, పంచకర్ల మహేష్, జానీ షరీఫ్, వేసిపోగు ఇమ్మానియేలు, తెర్లి రాజేష్, నెరసు కాశి, నిరంజన్, గుడివాడ జోన్స్, రెడ్డి షణ్ముఖ, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, కంచర్ల సుధాకర్, దేవేంద్రుడు, గోవాడ శివ, సయ్యద్ జబీన్, కొడాలి బాలు, నాగరాజు, గోపాలకృష్ణయ్య, కాగిత శివశంకర్, రామదేని వేణు, మధు, రఫీ, గూడూరు సురేంద్ర, సురుగాని సూరిబాబు, పోలాసి ఉమా, లారా, ఉపేంద్ర, బి.హరిబాబు, విశ్వనాథ్, దేవాది నాగేశ్వరరావు, ఆది నారాయణ, కోడూరి ప్రభు, సురేంద్ర, రెడ్డప్పారావు ,లలిత.. టిడిపి అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారిచే ముగిసిన గురు పౌర్ణమి వేడుకలు..





**గుడివాడ,జూలై 12 (వార్తాప్రభ) :** శనివారం శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారి సప్తాహ కార్యక్రమం అత్యంత వైభవముగా పూర్ణాహుతి కార్యక్రమంతో అలాగే భాగవత పారాయణం పూర్తి చేయడం జరిగినది. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబాకి అత్యంత వైభవంగా అభిషేకాలు అష్టోత్తరాలు నిర్వహించి కార్యక్రమాన్ని ఎంతో వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరుకపాడు లోని శ్రీ నాదోపాసన భజన మండలి వారిచే షిరిడి బాబా సాయి భజన నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని అత్యంత వైభవముగా పూర్తి చేసారు. విశిష్టమైన వ్యక్తులకు చిరు సత్కారం చేసి సంస్థ తన నిబద్ధతను కాపాడుకున్నది. ఈ సందర్భంగా ఆడపడుచులకు పసుపు కుంకుమ అందచేశారు. స్వామివారి తీర్థ ప్రసాదములు భక్తులందరికీ పంపిణి చేశారు. గీత గోవింద భక్తమండలి అత్యంత వేపముగా భాగవత పారాయణము పూర్తిచేసి కృష్ణ స్వామి యొక్క ఆశీస్సులు అందరికీ కలిగేటట్లుగా చేయడం జరిగినది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం సుమారుగా 1,200 మందికి చేయడం జరిగినది. ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ ద్వారకా సాయి సేవా సమితి వారు ఈ సంవత్సరము సప్తహ కార్యక్రమ దీక్ష చేపట్టి యావత్ ప్రజానీకానికి శాంతి కలగాలని సుఖసంతోషాలు ఆశిస్తూ ఈ బృహత్కార్యాన్ని చేయడమే జరిగినది. సహకరించిన ప్రజా సంఘాలకు భక్త సంఘాలకు మరియు ప్రముఖులకు మరియు వేణుగోపాలస్వామి గుడి ప్రాంగణపు ఈ.ఓ. గోపాలరావు గారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము. మా సంస్థ వారికి ఎల్లప్పుడూ కూడా ఋణపడి ఉంటుంది. ఇటువంటి భక్తి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఆశిస్తుందని శ్రీ ద్వారకా సాయి సేవా సమితి పేర్కొన్నారు. ఆ సాయినాధుని కృప అందరి మీద వర్షించాలని ఆశిస్తూ అందరికీ కూడా శుభాశీస్సులు అందజేయాలని శ్రీ ద్వారకా సాయి సమితి ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు తదితరులు ఆకాంక్షించారు.

# వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారిచే బహుమతులు పంపిణీ..




**గుడివాడ,జూలై 12 (వార్తాప్రభ) :** వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ.. గుడివాడ ఓల్డ్ టౌన్ ఎలిమెంటరీ స్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా రంగవల్లులు పోటీలు తాడు ఆటలు స్కూల్ వారి నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రంగవల్లులు పోటీ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి బహుమతులు.. అలాగే తాడు ఆటలో గెలుపొందిన ముగ్గురికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు డిస్టిక్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞానదాయకంగా సుజికాన్-2025 వాకథాన్

● ప్రోస్టేట్ సమస్యలపై అవగాహన కల్పిస్తూ 2.5 కి.మీ. నడక ● ఎయిమ్స్ నుండి సీకే కన్వెన్షన్ వరకు ఉత్సాహంగా కొనసాగిన వాకథాన్ ● యూరాలజీ చికిత్సా రంగంలో కీలక మైలురాయిగా సుజికాన్-2025 ● సుజికాన్-2025 ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సి.వి. సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ధీరజ్ కాసరనేని




**మంగళగిరి,జూలై 12 (వార్తాప్రభ) :** విజయవాడ అసోసియేషన్ ఆఫ్ జెనైటో యూరినరీ సర్జన్స్ ఆధ్వర్యంలో, ప్రశాంత్ హాస్పిటల్ కేంద్రంగా నిర్వహిస్తున్న సుజికాన్-2025లో శనివారం ఓ విభిన్న ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రోస్టేట్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాకథాన్ నిర్వహించారు. ఎయిమ్స్ నుంచి సీకే కన్వెన్షన్ వరకు మొత్తం రెండున్నర కిలోమీటర్లు సాగిన ఈ యాత్ర విజ్ఞానదాయకంగా జరిగింది. ఈ వాకథాన్ ను ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమర్నాథ్ సింగ్, ఏఎస్యు ప్రెసిడెంట్ డాక్టర్ చెంగల్రాయన్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజికాన్-2025 ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సి.వి. సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ధీరజ్ కాసరనేని మీడియాతో మాట్లాడుతూ.. 36వ సదరన్ యూరాలజిస్ట్స్ అసోసియేషన్ వార్షిక సదస్సు (సుజికాన్-2025) యూరాలజీ చికిత్సా రంగంలో కీలక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 1000 మంది యూరాలజిస్టులు, ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. ప్రధాన యూరాలజికల్ సబ్ స్పెషాలిటీల్లో 50కి పైగా శాస్త్రీయ సెషన్‌ల నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మాస్టర్ క్లాస్‌లు, ఆచరణాత్మక అభ్యాసంతో సహా 8 కేంద్రీకృత ఉప స్పెషాలిటీ సమావేశాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. ప్రోస్టేట్ సంబంధిత సమస్యల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ వాకథాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రోస్టేట్ సమస్యలకు పలు ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. నవీన చికిత్సా విధానాలు, సాంకేతిక సంపత్తి ద్వారా మెరుగైన ఫలితాలను సాధించగలుగుతున్నామని వివరించారు. సదస్సులో తొలిరోజైన శుక్రవారం సైంటిఫిక్ సెషన్స్ తో పాటు ఆరు సర్జరీ లైవ్ వర్క్ షాపులు జరిగాయి. కార్యక్రమంలో ప్రశాంత్ హాస్పిటల్ చైర్మన్, డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ కాసరనేని, కోశాధికారి డాక్టర్ జి. అజయ్ కుమార్, సైంటిఫిక్ కమిటీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ పి. శ్రీమన్నారాయణ, సోగస్ ఏపీ-తెలంగాణ కార్యదర్శి డాక్టర్ జి. శ్రీనివాసరావు, వాగస్ అధ్యక్షుడు డాక్టర్ జి. రవిశంకర్, సుజికాన్-2025 చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ సి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : యార్లగడ్డ

● కృష్ణా డెల్టా కి సకాలంలో సాగునీరు విడుదల చేసాం




**గన్నవరం,జూలై 12 (వార్తాప్రభ) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ గత ఏడాదికాలంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల నుండీ అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం బకాయిలను తాము అధికారం చేపట్టిన వెంటనే చెల్లించినట్లు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రైతుల వద్ద నుండి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, ధాన్యం సొమ్మును నెలలోపు రైతుల అకౌంట్లో జమ చేసినట్లు తెలిపారు. ఏడాది ప్రకృతి అనుకూలించడంతో కృష్ణా డెల్టాకు సకాలంలో సాగునీటిని విడుదల చేశామన్నారు. గత ఐదేళ్లుగా సాగునీటి కాలువల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో కాలువలు పూడుకుపోయి రైతులకు సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతుల ఇబ్బందులను గమనించిన తమ ప్రభుత్వం వర్షాలు ప్రారంభం కావడానికి ముందే పంట కాలువల మరమ్మతులు చేపట్టినట్లు వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ద్వారా పంట కాలువల పూడికలు తీయించి సాగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని అర్హత గల రైతులందరికీ ఈ పథకం వర్తింప చేస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు తదితర యంత్ర పరికరాలు రాయితీ పై ఇస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా ఆధునీకరణ అభివృద్ధి పనులకు ఈ ఏడాది కాలంలో రూ.85 లక్షల ఖర్చు చేసినట్లు వివరించారు. పాడి రైతులకు సహాయం చేయూత నిచ్చేందుకు రూ. 3.26కోట్ల ఖర్చుతో 186 మినీ గోకులం షెడ్లు నిర్మించినట్లు యార్లగడ్డ వివరించారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయాల రాజేశ్వరావు, కొలుసు రవీంద్ర, గొడ్డల చిన్న రామారావు, మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోసూరి వెంకటేష్, అన్నే అంజి బాబు, అన్నే హరి కృష్ణ, మల్లంపాటి బన్ను, మూల్పూరి లక్ష్మి ప్రసాద్, గూడపాటి దుర్గ ప్రసాద్, కోనేరు సందీప్, ముల్పూరి భాను, జస్థి కిషోర్, రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల సుర్యం, గుడవల్లి నరసయ్య, అల్లా గోపాలకృష్ణ, దొంతు చిన్న, బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, కొమ్మరాజు సుధీర్, కసర్నేని రంగబాబు, పుట్ట సురేష్, తంగిరాల శ్రీనివాస్, తెలుగు యూవత నాయకులు పరుచూరి నరేష్, కొసరాజు సాయిరాం, జనసేన నాయకులు చీమాట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు....

# పెద్దపాలపర్రు పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొప్పన లక్ష్మి నరసింహారావు



**పెద్దపాలపర్రు (ముదినేపల్లి) జూలై 12 (వార్తాప్రభ) :** పెద్దపాలపర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (బ్యాంకు) చైర్మన్‌గా బొప్పన లక్ష్మి నరసింహారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. గ్రామీణాభివృద్ధికి కట్టుబడిన నాయకుడిగా నరసింహారావు ప్రత్యేక గుర్తింపు పొందారు. గతంలో నీటి వినియోగదారుల సంఘం (వాటర్ యూజర్స్ అసోసియేషన్) అధ్యక్షుడిగా కూడా సేవలు అందించారు. ఆ హోదాలో ఆయన సాగునీటి సద్వినియోగానికి విశేష కృషిచేశారు. రాజకీయ కుటుంబానికి చెందిన బొప్పన తండ్రి బసవేశ్వరరావు కూడా ఈ సొసైటీ చైర్మన్ గా పనిచేశారు. వీరి తాత శోభనాద్రి మూడు దశాబ్దాలకు పైగా గ్రామ సర్పంచ్ గా విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయదారులకు సకాలంలో రుణసహాయం అందించడమే తన ప్రాథమిక లక్ష్యం అన్నారు. పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముదినేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గన్నమనేని వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. సొసైటీ డైరెక్టర్ లుగా నియమితులైన పల్లపోతు ప్రసాద్, అడుసుమిల్లి కుశ కుమార్, సీనియర్ నేతలు చిన్నబ్బాయి, మండల యువనేత ఆదిత్య, రాఘవాపురం తెలుగుదేశం నేత ముప్పన ప్రసాద్, కోడూరు దేశం నాయకులు శివాజీ, గ్రామ సర్పంచ్ రాకేష్, పంచాయితీ సభ్యులు నిరంజనరావు, శ్రీనివాస్, దేశం నేతలు ఈదర రాఘవేంద్ర రావు, వేములపల్లి వెంకట నారాయణ (నాని) , చల్లగుళ్ల వెంకటేశ్వర రావు (బుజ్జి) , బీఎల్ నరసింహారావు, సొసైటీ సభ్యులు, బ్యాంకు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సమరత సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆషాడ మాసం సారే సమర్పణ




**పెనుగంచిప్రోలు, జూలై 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము నకు సమరత సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా ఆషాడమాసం సారే సమర్పించారు. వారికి ఆలయ అధికారులు ఆలయ అర్చకులు వేద పండితులు పురోహితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదము అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధి బి హెచ్ వి ఎస్ ఎన్ కిశోర్ కుమార్, ధర్మకర్తలు బెజవాడ శ్రీనివాసరావు, పాలాది వెంకటరమణ, ఆలయ ఏ ఈ ఓ జంగం శ్రీనివాసరావు, సూపర్నెంట్స్ డివిఎన్ రాజు, కె లక్ష్మణ్ సమరత సేవా సమితి జిల్లా అధికారులు జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# నాడు మంజూరు చేశారు నేడు రద్దు అయినట్టు అనుకుంటున్నారు



**విస్సన్నపేట,జూలై 12 (వార్తాప్రభ) :** 50,000 ఎకరాల మెట్ట భూములకు 5 లక్షల మంది ప్రజానీకానికి త్రాగునీరు పిట్ల వారి గూడెం ఎత్తిపోతల పథకం 25 శాతం పనులు జాబితాలో లేకపోవడంతో గత ప్రభుత్వంలో రద్దు చేయకపోయిన ప్రస్తుత ప్రభుత్వంలో రద్దు అయినట్లు చెబుతున్నారని టిడిపి సీనియర్ రైతు నాయకుడు ధమాలపాటి సాంబశివరావు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిట్లా వారి గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని 20 18 ఆగస్టు మూడవ తేదీన ఆనాటి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తాతకుంట్ల గ్రామదర్శిని కార్యక్రమంలో రైతన్నలగా వేడుకున్నామని చంద్రన్న మంజూరు చేశారని చెప్పారు. ఆనాటి జల వనరుల శాఖ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వర రావు తగు చర్యలు తీసుకుని ఎస్టిమేట్లు వేయించి టెండర్లు కూడా పిలవడం జరిగిందని మెగా ఇంజనీరింగ్ కంపెనీ టెండర్ దక్కించుకుని పనులు వేగవంతంగా ప్రారంభించినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ వలన పనులు ఆగాయని తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం లో వారు ఆసక్తి చూపించలేదు అన్నారు. తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని చిన్ని (శివనాద్ ) లను కలిసి గతంలో నూతన ప్రభుత్వంలో తమ కష్టాలు చెప్పుకున్నామని వారు భరోసా ఇవ్వటం జరిగిందని తెలుగు రైతు సాంబశివరావు తెలియజేశారు. ప్రస్తుతం పిట్లవారిగూడెం ఎత్తిపోతల పథకం రద్దు అయినట్లు పలువురు అంటున్నారని రైతన్నల మేలుకోరే మన టిడిపి ప్రభుత్వం ఆనాడు చేసిన బాసలను నిలుపుకోవాలని అంతఃకరణ శుద్ధిగా మనసా వాచా కర్మణా కోరుకుంటున్నాను అన్నారు.

# అదానీ ప్రీ పెయిడ్ స్మార్టు మీటర్ వద్దని చెప్పండి

-నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ సిపిఎం ప్రచారం




**కాకినాడ,జూలై 12 (వార్తాప్రభ) :** తమ ఇళ్లకు అదాని ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్టు మీటర్ బిగించడానికి వస్తే వద్దని చెప్పాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం ప్రారంభించారు. శనివారం సాయంత్రం 37వ డివిజన్ సుందరయ్య భవన్ పరిసరాలలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కమిటీ సీనియర్ సభ్యుడు దువ్వ శేషబాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల చట్టం చేసిందని తెలిపారు. ఆ చట్టానికి వైసీపీ,టిడిపి రెండు పార్టీలు అనుకూలంగా ఓటు వేసాయన్నారు. దీని ఫలితంగా అదాని ప్రీపెయిడ్ స్మార్టు మీటర్లు ప్రతి ఇంటికి ఏర్పాటు చేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. గత ప్రభుత్వ సమయంలో టిడిపి నాయకులు స్మార్టు మీటర్లు బద్దలు కొట్టాలని పిలుపునిచ్చిన విషయం ప్రజలు మర్చిపోలేదన్నారు. కానీ అదే ఒప్పందం ప్రకారం స్మార్టు మీటర్లు బిగించడానికి కూటమి ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం దారుణమన్నారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ స్మార్టు మీటరు బిగిస్తే ప్రజలు ముందుగానే సెల్ఫోన్ వలే రీఛార్జ్ చేయించుకోవాలన్నారు. మొబైల్ రీచార్జి డబ్బులు అయిపోగానే మొబైల్ కనెక్షన్ ఆగిపోయినట్లు స్మార్టు మీటర్ వల్ల విద్యుత్ సౌకర్యం కూడా హఠాత్తుగా ఆగిపోతుందన్నారు. మీటర్ కి అయ్యే ఖర్చు కూడా 9 సంవత్సరాల పాటు అద్దె రూపంలో వినియోగదారులపై భారం పడుతుందన్నారు. రాత్రి 6 గం నుండి 10 గంటల మధ్యలో విద్యుత్ వినియోగిస్తే ఎక్కువ ధర చెల్లించే విధంగా టైం ఆఫ్ ది డే అనే విధానం కూడా ఈ ఒప్పందంలో ఉందన్నారు. ఇప్పటికే కరెంటు బిల్లులో రకరకాల పేర్లతో భారీగా చార్జీలు వేస్తున్నారని తెలిపారు. కాకినాడ నగరంలో చెత్త పన్నుకు వ్యతిరేకంగా ప్రజలు మాట్లాడటం వల్ల, ప్రజా సంఘాలు, సిపిఎం సహా వామపక్షాలు చేసిన ఆందోళన ఫలితంగా చెత్త పన్ను రద్దు చేశారని గమనించాలన్నారు. అదేవిధంగా అదాని ప్రీపెయిడ్ స్మార్టు మీటర్లు ఇంటికి బిగించడానికి వస్తే వద్దని చెప్పాలని నగర ప్రజలకు సిపిఎం విజ్ఞప్తి చేస్తుందన్నారు. కరెంటు బిల్లులో వివిధ రకాల పేర్లతో వేస్తున్న చార్జీలను వ్యతిరేకించాలన్నారు. కరెంట్ చార్జీలు చెల్లించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఈ సందర్భంగా కొంత మంది ప్రజలు సిపిఎం బృందం వద్ద వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు కె.నాగజ్యోతి, మలక వెంకటరమణ, చంద్రళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, టి.రాణి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ చచ్చిన పాము, ఉనికి కోసమే ఆ పార్టీ నేతల ఆరాటం

● ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం ● ఏడాదిలోనే 16 వేల టీచర్ ఉద్యోగాలు, 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం ● ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం ● త్వరలో ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి ● గిరిజన, కొండ ప్రాంతాల్లోనూ రోడ్లు వేశాం ● మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ● మన్యం జిల్లా పార్వతీపురం, నిడగల్లులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డా. స్వామి




**పార్వతీపురం మన్యం జిల్లా / సీతానగరం,జూలై 12 (వార్తాప్రభ) :** వైసీపీ చచ్చిన పాము లాంటిదని ఉనికి కోసమే ఆ పార్టీ నేతలు ఆరాటపడుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు మన్యం జిల్లా పార్వతిపురం జగన్నాథపురం, సీతానగరం మండలం నిడగల్లులో స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రతో కలసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ముందుగా జగన్నాథపురం ఎర్ర కంచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి పాలన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని సంక్షేమ పథకాల అమల్లో దేశంలోని ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రతి పేద గడపలో సంక్షేమం మెండుగా ఉంటుందన్నారు. ఏడాదిలోనే 16 వేల టీచర్ ఉద్యోగాలు, 6000 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమంది పిల్లలకు తల్లికి వందనం ఇస్తూ పేదింటి బిడ్డల చదువులకు భరోసా ఇస్తున్నామన్నారు. దేశంలోని అత్యధిక పెన్షన్ ఇస్తున్న రాష్ట్రంగా చరిత్ర సృష్టిస్తుందన్నారు. దీపం పథకంతో పేదింటి మహిళల కట్టెల పొయ్యి పొగ కష్టాలను తీర్చమన్నారు. వచ్చే ఆగస్టులో ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. రోడ్డు రవాణా సౌకర్యాలకు నోచుకోని గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేసి గిరిజన ప్రాంతాలలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచామన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో విధ్వంసం వినాశనం తప్ప జగన్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. వైసీపీ పార్టీ చచ్చిన పాముతో సమానమని చిత్తుచిత్తుగా ఓడించి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఉనికి చాటుకోవడం కోసమే ఆ పార్టీ నేతలు ఆరాటపడుతున్నారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఎద్దేవా చేశారు.

# బలవంతపు భూ సమీకరణకు వ్యతిరేకం



(మొదటిపేజీ తరువాయి)

విడత 35 వేల ఎకరాలను సమీకరణకు సిద్ధం అవుతుండడం అనుమా నాలకు తావిస్తోంది.. దీనిలో టీడీపీ ఎమ్మెల్యేలు, కూటమి పెద్దల బినామీల ద్వారా లావా దేవీలు నడుపుతున్నారన్న అనుమానాలు రైతు ల్లో ఉన్నాయి.. రైతుల ముసుగులో, రాజధాని ముసుగులో దేశంలోనే అతి పెద్ద భూ మాఫియా ఇక్కడ జరుగుతున్నట్టు రైతుల నుండి సమాచారం అందుతుంది.. ఇదే నిజమైతే కూటమి భవిష్యత్తు జగన్ పార్టీ కంటే అధః పాతాళానికి వెళుతుంది.. బీసీవై పార్టీ అంతర్గత విచారణ ద్వారా నిజాలు నిర్ధారించుకుని పూర్తి వివరాలు వెల్లడిస్తాం.. రైతుల నుండి భూ సమీకరణకు ప్రయత్నిస్తే మాత్రం పార్టీ వారికి పూర్తిగా అండగా ఉంటుందని రామచంద్ర యాదవ్ ప్రకటనలో తెలిపారు.

# 75 ఏండ్లు దాటితే దిగిపోవాల్సిందే..!



(మొదటిపేజీ తరువాయి)

అని ఆయన అప్పట్లో అనుమానం వ్యక్తం చేశారు. కాగా, ప్రధాని మోదీ వారసుడిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పేరును కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. అయితే, ఈ వాదనను ఫడ్నవీస్ కొట్టిపారేశారు. ఇదిలాఉండగా.. ఆరెస్సెస్ చీఫ్ పదవికి ఎలాంటి వయసు పరిమితి లేదని, స్వచ్ఛందంగానే దిగిపోవడం తప్ప ఏజ్ లిమిట్ అనేది లేదని నాగ్‌పూర్ యూనివర్సిటీ పూర్వ అధ్యాపకులు, ఆర్థికవేత్త డాక్టర్ శ్రీనివాస్ ఖందేవాలే అన్నారు. అయితే, బీజేపీలో అనధికారికంగా రిటైర్మెంట్ వయసు అనేది మాత్రం ఉన్నదని ఆయన గుర్తు చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188